# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 169 పేజీలు - 8 మంగళవారం 13 మే 2025


## 17 మంది ఆడ శిశువులకు.. 'సిందూర్' పేరు పెట్టిన పేరెంట్స్



**తొలిఅక్షరం/లక్నో:మే 12:** పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన సైనిక చర్య 'ఆపరేషన్ సిందూర్' ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నది. ఈ నేపథ్యంలో ఇటీవల జన్మించిన 17 మంది ఆడ శిశువులకు వారి తల్లిదండ్రులు 'సిందూర్' అని పేరు పెట్టారు. ఉత్తరప్రదేశ్‌లోని కుషినగర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మే 10, 11 తేదీల్లో కుషినగర్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో 17 మంది ఆడపిల్లలు జన్మించారు. తల్లిదండ్రులు తమ బిడ్డలకు 'సిందూర్' అని పేరు పెట్టారు. ఆ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్‌కే షాహి ఈ విషయాన్ని ధృవీకరించారు.

## తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ

- ఏడాదిన్నరలో 3లక్షల కోట్ల పెట్టుబుడులు
- లక్ష వరకు ఉద్యోగావకాశాల కల్పన
- ఐటి కంపెనీ ప్రారంభోత్సవంతో సిఎం రేవంత్



**తొలి అక్షరం/హైరాబాద్,మే12:** తాము అధికారం చేపట్టిన తరవాత తెలంగాణకు 3లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అలాగే ఐటి తదితరరంగాల్లో లక్ష ఉద్యోగాల కల్పనకు అవకాశాలు కల్పించామ న్నారు. సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ జీసీసీ హబ్‌గా మారిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థను ముఖ్యమంత్రి రేవంత్ ప్రారంభించి మాట్లాడారు. ఏఐరెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించినట్లు చెప్పారు. మరిన్ని ప్రపంచ స్థాయి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు,

వివరాలు 2లో



## ఖబర్దార్ పాక్... చీల్చి చెండాడుతాం

- ఉగ్రవాదులను ఉసిగొల్పితే చావుదెబ్బ కొడతాం
- ఉగ్రవాదుల మాటున అణు బెదిరింపులను సహించం
- మీతో చర్చలంటూ సాగితే..ఉగ్రవాదం..పివోకే పైనే
- ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించం
- నీళ్లూ..రక్తం కలసి ఒకేచోట పారలేవు
- ఉగ్రవాదంతో వాణిజ్యం కలసి సాగలేదు
- ఆపరేషన్ సిందూర్ విజయవంతం
- పాక్‌లో ఉగ్రవాదులను చావుదెబ్బకొట్టాం
- ఉగ్రతండాలను తుదముట్టించాం
- ఉగ్రవాదులకు అండగా నిలిస్తే...ఇలాగే సమాధానం ఇస్తాం
- త్రివిధ దళాలు ఎప్పుడూ దాడులకు సిద్ధమే
- మన సైనిక శక్తిని చాటిన దళాలకు సెల్యూట్
- మనసత్తా ఏమిటో ప్రపంచం కూడా చూసింది
- జాతిని ఉద్దేశించి ప్రధాని మోడీ ఉద్వేగ పూరిత ప్రసంగం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 12:** పాకిస్తాన్ కాచుకో..ఇకముందు ఎలాంటి పిచ్చి వేషాలు వేసినా నామరూపాల్లేకుండా తుదముట్టిస్తామని ప్రధాని మోడీ హెచ్చరించారు. ఆపరేషన్ సింధూర్‌ను తాత్కాలికంగానే పక్కన పెట్టాం..పూర్తిగా ఆపేయలేదని, ఎలాంటి టెర్రర్ అటాక్ జరిగినా ఇక దానిని యుద్ధంగానే పరిగణిస్తామని ప్రధాని మోడీ ఘాటుగా హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ భూభాగంలో టెర్రరిస్ట్ క్యాంపులను ధ్వంసం చేశామని ప్రకటించారు. అలాగే మన సత్తా ఏమిటో ప్రపంచానికి, ముఖ్యంగా పాకిస్థాన్‌కు చాటాని అన్నారు. ఈ క్రమంలో సైనిక దళాలకు ఆయన సెల్యూట్ చేశారు. పాక్‌తో చర్చలంటూ జరిగితే... టెర్రరిజం, ఆక్రమిత కాశ్మీర్‌పైనే ఉంటుందన్నారు. ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించబోమన్నారు. ఆపరేషన్ సిందూర్ తరవాత ప్రధాని మోడీ సోమవారం రాత్రి జాతిని ఉద్దేశించి ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. టెర్రరిజం, భారత్‌పై

వివరాలు 2లో



## నిరంతరాయంగా ఉపగ్రహా పర్యవేక్షణ

- 10 భారతీయ ఉపగ్రహాలకు 24 గంటలు పని
- ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ వెల్లడి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 12:** పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో దేశ సరిహద్దుల తీరప్రాంతాన్ని పర్యవేక్షించడానికి, రక్షించడానికి 10 భారతీయ ఉపగ్రహాలు 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తున్నాయని ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. కీలకమైన నిఘా డేటాను అందించడం ద్వారా పౌరులను రక్షించడంలో

వివరాలు 2లో

## సిఎం రేవంత్‌పై ఈటెల అనుచిత వ్యాఖ్యలు

- మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- భాషను మార్చుకోవాలసి సూచన




**తొలి అక్షరం/హైరాబాద్,మే12:** మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ దిగజారి మాట్లాడు తున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ వాడిన బాష చాలా దారుణంగా ఉందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఈటల రాజేందర్‌కు పదవి రాకుండా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడుతుంటే ఆ ఫ్రస్టేషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ చూపిస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. దేవాలయాల భూములను కబ్జా చేశారని ఈటలపై కేసు నమోదు అయిందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకు తమ ప్రభుత్వం పడిపో తుందో ఈటల చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ ఎస్‌లో తరిమేస్తే బీజేపీలోకి ఈటల

వివరాలు 2లో

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం

▪ఉగ్రస్థావరాలు లక్ష్యంగా భారత్ దాడి ▪పాక్లోఓ పౌరులకు నష్టం కలగుండా దాడులు ▪ఆధునిక వ్యవస్థతో పాక్‌ను నిర్వీర్యం చేశాం ▪అణుస్థావరంపై దాడి తమ లక్ష్యంలో లేదు ▪ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ వెల్లడి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 12:** పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయ వంతమైందని ఎయిర్ మార్షల్ ఎ.కె. భార్తీ వెల్లడించారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. పాక్‌లో సామాన్య పౌరు లకు ఎటువంటి నష్టం జరగలేదని తెలిపారు. పాక్ వైపు నుంచి దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టామన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఏర్పాటు- చేసిన విలేకర్ల సమావేశంలో పలువురు ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆ క్రమంలో ఎయిర్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ మాట్లాడుతూ.. మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశామని ఆయన పేర్కొన్నారు. దాయాది దేశంలో జరిగిన నష్టానికి పాకిస్థాన్ ఆర్మీదే బాధ్యత అని

వివరాలు 2లో

## తెలంగాణ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో
- లక్షా 75 వేల ఎకరాలను కుదవ బెట్టే యత్నంలో సిఎం
- మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు



**తొలి అక్షరం/హైరాబాద్,మే12:** తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అప్పులపై శ్వేత్రపత్రం విడుదల చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములను కుదువ పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు.రేవంత్ ప్రభుత్వం రూ.1.80 లక్షల కోట్ల అప్పులు చేసింది. రూ.80 వేల కోట్లు మాత్రమే అప్పులు, వడ్డీల కోసం చెల్లించారు. మిగిలిన రూ.లక్ష కోట్లు ఎక్కడికి పోయాయి? ప్రభుత్వ అప్పులు, వ్యయంపై శ్వేతపత్రం విడు దల చేయాలన్నారు. తెలంగాణ ఆత్మగౌర వాన్ని కించపరిచేలా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లా డారని భారాస ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. టీజీఐఐసీ లో 1.75 లక్షల ఎకరాలను

వివరాలు 2లో




## ద్రోణి ప్రభావంతో తెలంగాణలో వానలు

**తొలి అక్షరం/హైరాబాద్,మే12:** ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, భారీ ఈదురుగాలులుతో రాష్ట్రంలో వర్షాలు కురు స్తాయని హెచ్చరించింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాత, రాజన్న, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైద రాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, సంగారెడ్డి, మెద క్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నారాయణపేట, జోగులా ంబ గద్వాల్ జిల్లాల్లో గంటలకు 40-50 కిలోమీటర్ల ఈదురుగాలులతో వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

## బిఆర్ఎస్,బిజెపిలు రెండూ ఒక్కటే

- ఒకరి స్క్రిప్టు మరొకరు చదువుతారు
- వారికి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదు
- మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు



**తొలి అక్షరం/ఖమ్మం,మే12:** బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని, లోపాయకారిగా వారి వ్యవహారాలు ఉంటాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఒకరి స్క్రిప్టును మరొకరు చదువుతారని అన్నారు. జిల్లా అభివృద్ధిలో తాము చేపట్టిన కార్యక్రమాల గురించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్తావిస్తూ, బీజేపీ- బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రమైన విమర్శలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని అన్నారు. ఒకరు స్క్రిప్ట్ రాస్తే మరొకరు మాట్లాడతారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష పాత్ర పోషించడంలో తప్పులేదు. కానీ విమర్శలు చేస్తే వాటికి నిజాయితీ ఉండాలి. ప్రజలు అన్నం తినలేదన్నట్టు- బిల్డప్ ఇవ్వడం తప్ప మరొకటి కాదని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మంత్రి.. సీతారామ ప్రాజెక్టుకు కరెంట్ కూడా ఇవ్వలేని స్థితిలో ఉండే ప్రభుత్వం ప్రజల

వివరాలు 2లో

# మా ఫైటర్ జెట్ స్వల్పంగా దెబ్బతింది

## - భారత్ కూల్చివేతపై పాక్ స్పందన

**తొలి అక్షరం/ఇస్లామాబాద్, మే 12:** ఆపరేషన్ సిందూర్ ÷–లో పాకిస్థాన్‌కు భారీ నష్టం కలిగించామని, ఆ దేశ అత్యాధునిక యుద్ధ విమానాలను నేలకూల్చామని భారత సైన్యం వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా పాకిస్థాన్ ఆర్మీ స్పందించింది. తమ ఫైటర్ జెట్ ఒకటి ధ్వంసమైన మాట వాస్తవమేనని అంగీకరించింది. అయితే, అది స్వల్పమేనని పేర్కొనడం గమనార్హం. పాక్ ఆర్మీ అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌధరీ.. తమ దేశ ఎయిర్‌ఫోర్స్, నేవీ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ.. భారత్‌తో జరిగిన సైనిక ఘర్షణల్లో మన వాయుసేనకు చెందిన ఓ యుద్ధ విమానం స్వల్పంగా ధ్వంసమైందని వెల్లడించారు. అయితే, ఆ నష్టం ఏ స్థాయిలో ఉందనే విషయంపై పూర్తి వివరాలను ఆయన బయటపెట్టలేదు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ సాధించిన విజయాలను మన సైన్యం ఆదివారం వెల్లడించింది. పాక్ విమానాలను నేల కూల్చామని ఎయిర్ మార్షల్ ఎ.కె.భారతి తెలిపారు. అయితే, ఆ సంఖ్య ఎంత అన్నది ఆయన చెప్పలేదు. మన సరిహద్దు లోపలికి పాక్ యుద్ధవిమానాలను రాకుండా నిరోధించాం. కాబట్టి వాటి శకలాలు మా దగ్గర లేవు. కాకపోతే కచ్చితంగా కొన్ని విమానాలను కూల్చామని తెలిపారు.

# తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగాల కల్పన, సంక్షేమం సమతుల్యంగా సాగుతున్నాయని వివరించారు. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో అందరి సహకారం కోరుతున్నామ న్నారు. ఈ సందర్భంగా సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ యాజమాన్యం, ఉద్యోగులు అందరికీ శుభాభినందనలు తెలిపారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధు నిక పర్యావరణ వ్యవస్థలను రూపొందిం చడం గర్వకారణమన్నారు. మైక్రోసాఫ్ట్, కాగ్ని జెంట్, టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ–దిగ్గజాలు తమ క్యాంపస్‌లను విస్తరిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచే స్తూనే.... పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు. డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించామని 2025లో దావోస్‌లో తెలంగాణ రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని చెప్పారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టు–బడుల ఆకర్షణలో అగ్ర స్థానంలో ఉందన్నారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌పై ఈటెల అనుచిత వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

రాజేందర్ పోయారని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లే ఆలోచనలో ఈటల రాజేందర్ ఉన్నారని ఆరోపించారు. ఒక్క విజిల్ వేస్తే ఈటల సంగతి ఏంటో తమ కార్యకర్తలు చూసుకుంటారని హెచ్చరించారు. రాష్ట్రాన్ని దోచుకున్న దొంగల్లో ఈటల ఒకరని ఆరోపించారు. ఈటల రాజేందర్, మాజీ మంత్రి కేటీ–ఆర్ వాఖ్యలు ఒకేలా ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. విమర్శలు చేసేమందుకు జాగ్రత్తగా మాట్లాడాలని అన్నారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడంపై మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఆయన ఏ కులం అనేది క్లారిటీ–ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముదిరాజా లేక రెడ్డి నా అనేది.. బీజేపీలో పదవులు రాలేదని మాపై అక్కసు ఎందుకని ప్రశ్నించారు. ఈటల అంటే నాకు కొంచెం గౌరవం ఉండేది.. కేసీఆర్, ఈటల వల్లనే కదా రాష్ట్రం అప్పుల పాలైంది అని ఆరోపించారు. నువ్వు భూములు కబ్జా చేయలేదా? కేసులు లేవా? అని అడిగారు. నీ హయంలోనే కదా భూములు కబ్జా అయ్యింది.. బీజేపీలో ఈటల ఇమడలేక పోతున్నారు.. కేసీఆర్ వైపు ఈటల చూస్తున్నట్టు ఉంది ఆయన మాటలు చూస్తుంటే.. సీనియర్ నాయకుడివి... సీఎం మీద అట్లా మాట్లాడొచ్చా?.. మీ భాష అక్షేపణీయం.. ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఏం నేర్చుకున్నారు అని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈటల రాజేందర్ సంస్కారవంతంగా మాట్లాడాలి కదా? అని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. కేసీఆర్ అలీబాబా 420 టీంలో నువ్వు ఒక మెంబర్ వే అని ఆరోపించారు. కేటీఆర్ లాగే మాట్లాడుతున్నాడు ఈటల.. రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డి, ఈటల కాదా?.. బీసీ అని చెప్పుకుంటారు మీరు... కానీ మిమ్మల్ని ఎవరు బీసీ బిడ్డలుగా గుర్తించడం లేదు.. తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన కేంద్రం వద్దకు ఎందుకు తీసుకు వెళ్లలేదని అడిగారు. ఒక్క ముదిరాజ్ బిడ్డని అయినా రాజకీయంగా ఎదగనిచ్చారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం తప్పులు చేస్తే చెప్పండి సరిదిద్దుకుంటాం.. కానీ, భాష, పద్ధతి మార్చుకో అని ఈటల రాజేందర్‌కు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ వార్నింగ్ ఇచ్చారు.



# ఖబర్దార్ పాక్...చీల్చి చెండాడుతాం

(మొదటి పేజీ తరువాయి)

దాడులు, అమాయక ప్రజల ఉచకోతలను ప్రధానంగా ప్రస్తావించారు. పహల్‌గామ్ ఊచకోత వ్యక్తిగతంగా తనను ఎంతగానో కలచి వేసిందన్నారు. ప్రజలంతా ఒక్కటిగా ఈ ఘటనపై శాస్తి జరగాలని కోరుకున్నారని, ప్రజల ఆకాంక్షల మేరకు భారత రక్షణ దళాలు వందమంది టెర్రరిస్టులను సమూలంగా సర్వనాశనం చేశాయని అన్నారు. ఉగ్రవాదుల తండాలను ధ్వంసం చేశాయని, ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బతీసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైనికుల పరాక్రమం, సాహసాలకు సెల్యూట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ చర్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుదముట్టిస్తామని స్పష్టం చేశారు. అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే సహించేది లేదని పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించారు. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని ప్రకటించారు. గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని, సంయమనాన్ని చూస్తున్నాం. నిఘా వర్గాల సామర్థం, శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమాన్ని దేశం చూసింది. భారత రక్షణ దళాలు చూసిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికం. పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరి అడిగి మరీ కుటుంబ సభ్యుల ముందు కాల్చి చంపారు. ఈ ఉగ్రదాడితో దేశమంతా నివ్వెర పోయింది. ఉగ్రవాద దాడులపై ప్రతి హృదయం జ్వలించింది. పౌరులు, పార్టీలు అన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డాయి. భారతీయ మహిళల నుదిటిపై సిందూరం తుడిచేసే వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే ఆపరేషన్ సిందూర్. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాదుల శిబిరాలపై భారత మిసైళ్లు, డ్రోన్లు కచ్చితమైన లక్ష్యంతో దాడులు నిర్వహించాయి. బహావల్‌పూర్, మురుద్కే లాంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని భారత్ సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు ఏం చేస్తుందో భారత్ చెప్పింది. పాక్ గర్వంగా చెప్పుకొనే మిసైళ్లను ధ్వంసం చేశాం. పాకిస్థాన్ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ తీసుకొచ్చింది. భారత్ చర్యలకు బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్ కాల్పుల విరమణకు ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది. పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారని అన్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాళ్ల బేరానికి వచ్చారని అన్నారు. రెండున్నర దశాబ్దాలుగా పాక్‌లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను ఒక్క దెబ్బతో భారత్ తుడిచిపెట్టింది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్ నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రతండాలను తుదముట్టించింది. భారత్ దెబ్బకు పాక్ నిరాశనిస్పృహల్లో కూరుకుపోయింది. అచేతనావస్థకు చేరుకుంది. దాడులతో ఏటూ పాలుపోని పాక్.. భారత్‌లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. పాక్ నుంచి ప్రయోగించిన డ్రోన్లు, మిసైళ్లను భారత్ క్షిపణి రక్షణ వ్యవస్థ సరిహద్దులు దాటకుండానే కూల్చేసింది. పాక్ రక్షణ వ్యవస్థలను భారత క్షిపణులు ఛిన్నాభిన్నం చేశాయి. పాక్ గర్వంగా చెప్పుఒకనే మిసైళ్లు, రక్షణ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత్ మిసైళ్లు విధ్వంసం సృష్టించాయి. పాక్ యుద్ధ విమానాలు గాలిలోకి తిరగలేని స్థితిని భారత్ కల్పించంది. ఇందులో భారత స్వయం సమృద్ధికి సంబంధించిన టెక్నాలజీ కూడా ఉందన్నారు. ప్రపంచానికి తాము ఇదే చెప్పదల్చుకున్నామని అన్నారు. ఇకముందు టెర్రరిజంతో బ్లాకమెయిల్ చేస్తే ఊరుకునేది లేదన్నారు. పాక్ కూడా టెర్రిజానన్ని పక్కన పెట్టకుంటే అదే ఓనాడు ఆదేశాన్ని కబళిస్తుందని కూడా హెచ్చరించారు. ఎలాంటి దుస్సాహసానికి పాక్ తెగబడినా భారత్ దళాలు చావు దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ ÷–టస్రైక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని విస్పష్టంగా చెప్పాయి. ఉగ్రవాదంపై భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయి. పాకిస్థాన్ అణు బ్లాక్‌మెయిలింగ్ ఇక సహించేది లేదు. అణుశక్తి, అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే, భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ఉగ్రవాదం ఏ రూపంలో ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుందని ప్రధాని మోదీ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు గట్టిగా హెచ్చరికలు పంపారు. ఇకపోతే భవిష్యత్‌లో పాక్‌తో టెర్రిజం, పీవోకేలపైపే చర్చలు సాగుతాయన్నారు. అలాగే రక్తం, నీళ్లు ఒకేచోట్ ప్రవహించవన్నారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలసి సాగలేవన్నారు. భారత ప్రజల రక్షణ విషయంలో రాజీలేదన్నారు. ఈరోజు బుద్ధ పూర్ణిమ అంటూ..శాంతితో పాటు శక్తి కూడా కలసి ఉంటుందన్నారు. ఈ యుగం ఉగ్రవాదానికి చోటు లేదన్నారు. అలాగే యుద్దాలకు కూడా వర్తించదన్నారు. శాంతిని భారత్ ఎప్పుడూ కోరుకుంటుందని, అలాగని చేతులు ముడుచుకుని కూర్చోదన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో బలగాలు ఎంతో ధైర్యాన్ని ప్రదర్శించాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మన సైన్యం చూపిన తెగువకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి, శాస్త్రవేత్తలకు సెల్యూట్ చేస్తున్నట్లు– ప్రధాని మోదీ ప్రకటించారు. అమాయక పౌరులను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశం వీరత్వాన్ని చాటుకుందన్నారు. మన మహిళల సిందూరాన్ని దూరం చేస్తే.. ఏమవుతుందో చూపించామని చెప్పారు. ఉగ్రవాదులపై దాడులకు సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని గుర్తు చేశారు. సైన్యం చేసిన దాడికి పాకిస్థాన్ సైతం నివ్వెర పోయిందన్నారు. పాకిస్థాన్ నిఘా, సాంకేతికత భారత్ ముందు తేలిపోయిందని పేర్కొన్నారు. ఉగ్రవాదులను నియంత్రించాల్సిన పాక్ మనపై ఎదురు దాడి చేసిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ మన స్కూల్స్, ఆస్పత్రులు, గురుద్వారాలను టార్గెట్ చేసిందని వివరించారు. పాకిస్థాన్ డ్రోన్లు, మిస్సైల్స్ కూల్చివేశామని ప్రధాని మోదీ తెలిపారు. పాక్ మిస్సైల్స్ భారత్‌లోకి రాలేకపోయాయన్నారు. మనం మాత్రం పాకిస్థాన్ గుండెల్లో బాంబులు పేల్చామని చెప్పారు. పాకిస్థాన్‌లోని ఎయిర్‌బేస్‌లను సైతం ధ్వంసం చేశామన్నారు. మన దెబ్బకు పాకిస్థాన్ విలవిలలాడిపోయిందని ప్రధాని మోదీ గర్వంగా చెప్పారు. భారత్‌ను ఎదుర్కో లేక ప్రపంచ దేశాల సాయాన్ని పాకిస్థాన్ కోరిందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేశారు.పాకిస్థాన్ చర్యలను బట్టే మన చర్యలు ఉంటాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడ్డా తిప్పికొడతామన్నారు. పాక్ అణు బ్లాక్ మెయిలింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని తెలిపారు. త్రివిధ దళాలు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఉగ్రవాదం అంతానికి అన్నిరకాల వ్యూహాలతో సిద్ధంగా ఉన్నామని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. పాక్ తోక జాడిస్తే తీవ్ర పరిణామాలు తప్పవంటూ ఆ దేశాన్నిహెచ్చరించారు. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)




ఆయన స్పష్టం చేశారు. అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థతో పాక్ క్షిపణులు, డ్రోన్లను తిప్పికొట్టామని చెప్పారు. చైనా తయారు చేసిన పీఎల్ 15 క్షిపణిని నేలకూల్చామన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో స్వదేశీ తయారీ ఆకాశ్‌ను సమర్ధంగా వినియోగించామని ఎ.కె.భార్తీ వెల్లడించారు. మన కౌంటర్ సిస్టం టర్కీ డ్రోన్లనే కాదు.. దేనినైనా పడగొట్టగలమన్నారు. దేశీయ పరిజ్ఞానం గొప్పగా ఉందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైన్యం పాకిస్థాన్‌లోని కిరానా హిల్స్‌ను లక్ష్యంగా చేసుకోలేదని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏకే భారతి వెల్లడించారు. పాకిస్థాన్‌లోని అణుస్థావరాన్ని భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు జరుగుతోన్న ప్రచారాన్ని తోసిపుచ్చారు. ఆపరేషన్ సిందూర్‌పై త్రివిధ దళాల అధికారులు నిర్వహించిన సమావేశంలో ఈ అసత్య ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ తన అణ్వాయుధాలను కిరానా హిల్స్ వద్ద నిల్వ చేస్తుందని చెప్పినందుకు థ్యాంక్స్. అక్కడ ఏమైనా ఉండనీ.. మేం మాత్రం ఆ హిల్స్‌ను టార్గెట్ చేయలేదు. మేం లక్ష్యంగా చేసుకున్నామని చెప్పిన జాబితాలో అది లేదని ఎయిర్ చీఫ్ మార్షల్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ అణు స్థావరంపై దాడి గురించి అనేక వార్తలు చక్కర్లు కొట్టాయి. అణ్వాయుధాలను నిల్వచేసి ఉండొచ్చని చెప్తున్న హిల్స్.. సర్గోధా వైమానిక స్థావరానికి దగ్గర ఉన్నాయని వాటి సారాంశం. ఆ వైమానిక స్థావరాన్ని భారత్ టార్గెట్ చేసినట్లు– మన సైన్యం ధ్రువీకరించగానే ఆ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి. పాక్‌లో ఇటీవల సంభవించిన భూకంపాలకు.. అణు నిల్వలు ఉంచిన ప్రదేశాన్ని ఢీకొట్టడానికి ముడిపెట్టిన సిద్ధాంతాలు చక్కర్లు కొట్టాయి. వీటన్నింటికి తాజాగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఏకే భారతి చెక్ పెట్టారు. ఉగ్రవాదులకు పాకిస్తాన్ ఆర్మీ మద్దతుగా నిలబడుతోందని గుర్తు చేశారు. సరిహద్దుల వద్ద భారత వాయిసేన.. తన ఆయుధ సంపత్తితో ఎదుర్కొందని వివరించారు. ఉగ్రవాదులకు అండగా నిలిచినందుకు.. భారత వాయుసేన ఆగ్రహాన్ని పాకిస్థాన్ చవి చూడాల్సి వచ్చిందన్నారు. దేశీయంగా తయారైన గగనతల రక్షణ వ్యవస్థ పాకిస్తాన్ పంపిన డ్రోన్లను కూల్చి వేసిందని చెప్పారు. శత్రు దేశానికి సంబంధించిన దాడులు అడ్డుకోవడంలో భారత వాయిసేన సమర్థవంతంగా వ్యవహరించిందని ఆయన స్పష్టం చేశారు. బహుళ ఆయుధ వ్యవ స్థను అధిగమించే శక్తి పాక్‌కు లేదన్నారు. పహల్గామ్ పాపానికి మూల్యం చెల్లించారంటూ పాకిస్థాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైనిక స్థావరాలపై దాడి చేయడం అసాధ్యమని లెఫ్టినెంట్ గవర్నర్ రాజీవ్ వెల్లడించారు. వైస్ అడ్మిరల్ ప్రమోద్ మాట్లాడుతూ.. నౌకాదళం పటిష్ఠ నిఘాతో దాడులను తిప్పికొట్టిందని చెప్పారు. గగనతల దాడులను తక్షణమే పసిగట్టి వాటిని నిలువరించామని ఆయన స్పష్టం చేశారు. ఎయిర్ క్రాఫ్ట్ కేరియర్లు, రాడర్లు సైతం వినియోగించా మని చెప్పారు. ఫ్లీట్, ఎయిర్ డిఫెన్స్‌ను సమర్థంగా వినియోగించామని పేర్కొన్నారు. డ్రోన్లు, హైస్పీడ్ మిస్సైల్స్, హెలికాప్టర్లను సైత ం వినియోగించామని గుర్తు చేశారు. నౌకదళ అడ్వాన్స్ రాడార్ల ద్వారా పాక్ డ్రోన్లను గుర్తించగలి గామన్నారు. మిగ్‌లు, హెలికాప్టర్ల ద్వారా పాక్ దాడులను గుర్తించగలిమని వైస్ అడ్మిరల్ ప్రమోద్ వివరించారు.

# బిఆర్ఎస్,బిజెపిలు రెండూ ఒక్కటే

(మొదటి పేజీ తరువాయి)

అవసరాలపై ఎంత చిత్తశుద్ధితో పని చేసిందో చెప్పకనే చెప్పిందని అన్నారు. భూమికి బదులుగా భూమి ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, కానీ తాత్కాలికంగా నగదు రూపంలో సాయం అందిస్తున్నామన్నారు మంత్రి పొంగులేటి. రెండు మూడు రోజుల్లో అందరికీ సాయం అందుతుంది. స్థలాలు పోతున్న వారికి పరిహారం ఇచ్చేలా ఏర్పాట్లు– చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక పరిస్థితి బలహీనంగానే ఉన్నా, సుమారు రూ.680 కోట్లతో 16–17 కిలోమీటర్ల రి–టైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇప్పటికే 9 కిలోమీటర్ల పనులు మొదలయ్యాయి. రెండు పక్కల డ్రెయిన్, బీటీ– రోడ్ కూడా నిర్మిస్తున్నారు అని అన్నారు. గత ఆగస్టులో మున్నేరు వాగు పరివాహక ప్రాంతాల్లో వేలాది కుటు–ంబాలు వరదల్లో ఇబ్బంది పడ్డాయని, సీఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, నేను, భట్టి విక్రమార్క కలిసి ఐదు ఆరు రోజులు అక్కడే పర్యవేక్షించామన్నారు. ఈ ప్రభుత్వం, గత ప్రభుత్వాలాగా జీవో ఇవ్వడంలో కాదు.. పనులు మొదలు పెట్టడంలో నిబద్ధత చూపుతోంది అన్నారు. ఇల్లు కోల్పోయిన పేదలకు స్థలాలు, ఇళ్లు అందిస్తాం. ఇరిగేషన్ భూములు ఉన్నవారు వాటిని ఇవ్వాలి. ప్రభుత్వంలో ఉద్యోగులు కూడా మా కుటుంబ సభ్యులేనని అన్నారు. సమస్యలను ఒప్పుకోకుండా ఎదుర్కోవడం సరైన పద్ధతి కాదు అని వ్యాఖ్యానించారు.

# నిరంతరాయంగా ఉపగ్రహ పర్యవేక్షణ

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఉపగ్రహాలు వ్యూహాత్మక పాత్ర పోషిస్తాయని అన్నారు. మణిపూర్‌లోని ఇంఫాల్‌లో జరిగిన సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ– 5వ స్నాతకోత్సవంలో ఇస్రో ఛైర్మన్ ప్రసంగిస్తూ ... భారతదేశపు 7,000 కిలో మీటర్ల సముద్ర తీరం, ఉత్తర భూభాగాలపై నిరంతరం నిఘా ఉంచాల్సిన అవసరం గురించి వివరించారు. మన దేశ భద్రతను నిర్ధారించుకోవాలంటే, మన ఉపగ్రహాల ద్వారా సేవలందించాలన్నారు. మన సముద్ర తీర ప్రాంతాలను మనం పర్యవేక్షించాలన్నారు. మనం మొత్తం ఉత్తర భాగాన్ని నిరంతరం పర్యవేక్షించాలని నారాయణన్ అన్నారు. శాటిలైట్లు–, డ్రోన్ –టె–క్నాలజీ లేకుండా భారతదేశం పూర్తి భద్రతా కవరేజీని సాధించలేమని నారాయణన్ స్పష్టం చేశారు. ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా 'పొరుగువారు' ముప్పును కలిగిస్తున్నందున, రక్షణ సంసిద్ధతకు అంతరిక్ష ఆధారిత నిఘా చాలా కీలకంగా మారింది. జాతీయ భద్రతపై ఇస్రో తీసుకుంటు–న్న చర్యలను, పోషిస్తున్న కీలక పాత్రను ఆయన వివరించారు. భద్రతాపరమైన అంశాలతో పాటు– ఇస్రో ఉపగ్రహాలు వ్యవసాయం, –టె–లీ–ఎడ్యుకేషన్, –టె–లీ–మెడిసిన్, వాతావరణ అంచనాలు, పర్యావరణ పర్యవేక్షణ, ఆహార భద్రత వంటి అనేక పౌర సేవల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన వివరించారు. ముఖ్యంగా విపత్తుల సమయంలో నష్టాన్ని గణనీయంగా తగ్గించడంలో ఉపగ్రహాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. గతంలో విపత్తుల వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోతే నేడు ఆ పరిస్థితి లేదని గుర్తుచేశారు. అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన ఘన విజయాలను ఆయన గుర్తు చేశారు. చంద్రయాన్–1 ద్వారా చంద్రుడిపై నీటి జాడలను కనుగొన్న తొలి దేశంగా భారత్ నిలిచిందని నారాయణన్ గర్వంగా ప్రకటించారు. ఇప్పటివరకు 34 దేశాలకు చెందిన 433 ఉపగ్రహాలను భారత్ విజయవంతంగా ప్రయోగించిందని తెలిపారు.

# తెలంగాణ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

(మొదటి పేజీ తరువాయి)




కేసీఆర్ అందుబాటులో ఉంచారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ భూమిని కుదువపెట్టాలని కుట్ర చేస్తోందని విమర్శించారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో ఇచ్చారని ఆరోపించారు. అన్ని భూములను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కుదువపెట్టేలా జీవో తీసుకొచ్చారన్నారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారిస్తే ఎందుకు దాచారో సీఎం జవాబివ్వాలని డిమాండ్ చేశారు. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో పెట్టాక 1.75 లక్షల ఎకరాలకు ఎవరిది బాధ్యతని ప్రశ్నించారు. నిపుణుల సిఫార్సు లేకుండా చేస్తే జీవోను ఉపసంహరించుకోవాలి. భూములు కుదువ పెట్టి.. వచ్చిన డబ్బు పక్కదారి పట్టించడమే ఈ ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని మండిపడ్డారు. లక్షా 75వేల ఎకరాలను తాకట్టు– పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని, తన వద్ద నిర్దిష్టమైన ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. కంపెనీ హోదాను మార్చడం ద్వారా మరిన్ని వేల కోట్ల రుణం పొందాలన్నది ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్సేంజిలో కుదువపెట్టే కుట్ర జరుగుతోందని, పెద్ద మొత్తంలో అప్పులు తీసుకోడానికి టీ–జీఐఐసీ ద్వారా ద్వారాలు తెరిచారని కవిత అన్నారు. కంపెనీ హోదా మార్పు విషయాన్ని ప్రజలకు చెప్పకుండా ఎందుకు దాచిపెట్టారని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్సేంజ్‌లో తాకట్టు– పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. స్టాక్ ఎక్సేంజ్‌లో నష్టం జరిగితే తెలంగాణలో జమా చేసుకున్న భూముల భవితవ్యం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీస ఆలోచన చేయకపోవడం దారుణమన్నారు. టీ–జీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గత 16 నెలల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రూ 1.8 లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారని, తెచ్చిన అప్పులతో ఒక్క పథకాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని, అభివృద్ధికి వెచ్చించలేదని విమర్శించారు. తులం బంగారం ఇవ్వలేదని, మహాలక్ష్మీ పథకాన్ని అమలు చేయలేదని, ఏమీ చేయలేదని తీవ్ర స్థాయిలో విమర్శించారు. గతంలో చేసిన అప్పులకు కేవలం రూ. 80 వేల కోట్లు మాత్రమే ఈ ప్రభుత్వం తిరిగి చెల్లించిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు.నేను పార్టీ బలోపేతం కోసమే పని చేస్తున్నా. 47 నియోజకవర్గాల్లో పర్యటనలో వచ్చిన అభిప్రాయాలే చెబుతున్నా. పార్టీపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది. పార్టీలో నాపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు.. అది సరికాదు. సమయం వస్తే అన్నీ బయటకు వస్తాయి. నన్ను రెచ్చగొడితే ఇంకా గట్టిగా స్పందిస్తాను. నాపై దుష్ప్ర చారం విషయంలో పార్టీ స్పందిస్తుందని భావిస్తున్నానని కవిత తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 12:** ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) వత్సల్ టొప్పో తో కలిసి ప్రజావాణిలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా బయ్యారం మండలం ఇరుసులాపురం గ్రామానికి చెందిన రామగిరి శ్రీను తను వికలాంగుడినని తన తండ్రి కూడా వికలాంగుడని తన తల్లి పేరు మీద ఇందిరమ్మ ఇల్లు కమిటీ ద్వారా జాబితాలో వచ్చిందని కానీ తర్వాత గ్రామ కార్యదర్శి తన తల్లికి 57 సంవత్సరాలు ఉన్నందున ఇల్లు మంజూరుకు అర్హత లేదని అంటున్నారని దయచేసి తన తల్లి పేరు మీద ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇవ్వగలరని కోరారు.మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన వంగూరి స్రవంతి తన భర్తకు దూరంగా ఉంటూ పాపతో ఒంటరిగా జీవిస్తున్నానని ప్రస్తుతం తన అమ్మమ్మ దగ్గర ఉంటున్నానని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఉపాధి కొరకు కాంట్రాక్టు జాబ్ కానీ అంగన్వాడి లో ఉద్యోగం గానీ ఇప్పించగలరని కోరారు. అదేవిధంగా తన అమ్మమ్మ పేరు మీద ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ జాబితాలో వచ్చినప్పటికీ గ్రామ



కార్యదర్శి తన అమ్మమ్మ 60 ఏళ్ళు ఉన్నదని అర్హత కాదని చెప్పారు..తనకున్న 112 గజాల స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ చేయాలని కోరారు.మహబూబాబాద్ పట్టణం రెడ్డి బజారుకు చెందిన కె.జ్యోతి తనకు డాక్టర్ కుమారస్వామి హాస్పిటల్ వద్ద 96 గజాల ఇంటి స్థలం ఉన్నదని దానిని ఇతరులు ఆక్రమించి రేకుల షెడ్డు నిర్మించుకున్నారని అట్టి నా యొక్క స్థలాన్ని తిరిగి నాకు అప్పగించగలరని కోరారు.ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి ఈ రోజు ప్రజావాణి లో వచ్చిన (85) దరఖాస్తులను పరిష్కారం కొరకు అధికారులను



ఆదేశించారు.ఈ ప్రజావాణి లో డిసిఒ వెంకటేశ్వర్లు, సి.పి.ఓ సుబ్బారావు, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, సర్వే ల్యాండ్ సహాయ సంచాలకులు నరసింహమూర్తి ,బి.సి. డెవలప్మెంట్ అధికారి నరసింహా స్వామి, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, డిపిఓ హరిప్రసాద్, జి.ఎం.ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు దేశారాం, హౌసింగ్ అధికారి రాజయ్య,ఎల్.డి.ఎం సత్యనారాయణ మూర్తి, అడిషనల్ డిఆర్డిఏ జయశ్రీ, పెన్షన్ విభాగం అధికారి శంకర్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ పవన్ కుమార్, వివిధ మండలాల అధికారులు, పాల్గొన్నారు.

# నిల్యా నాయక్ మృతి తీవ్రంగా కలిచివేసింది

**- బీఆర్ఎస్ నాయకులు వై. రవీందర్ యాదవ్**



**తొలి అక్షరం/కేశంపేట, మే 12:** కేశంపేట మండలం కాకునూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త, మలిదశ ఉద్యమకారుడు వద్యవత్ నిల్యా నాయక్ మృతి తీవ్రంగా కలిచివేసిందని బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న రాత్రి జరిగిన ప్రమాదంలో నిల్యా నాయక్ మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్ గారు వారి స్వగృహానికి వెళ్ళి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. వారి వెంట పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్ గౌడ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ సర్పంచులు శ్రీశైలం గౌడ్, వెంకట్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, నాయకులు రమేష్ గౌడ్, కోటేశ్వర్, జమాల్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# ప్రపంచ మానవాళికి మార్గదర్శి గౌతమ బుద్ధుడు

- గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 12:** గౌతమ బుద్ధుని జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు గిరిజన సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో దళిత, గిరిజన ప్రజా సంఘాలతో కలిసి జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్ హాజరై మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు శాంతిని, అహింస మార్గాన్ని బోధించి ప్రజ్ఞాశీలం, కరుణ, మైత్రి అస్పృశ్యత, కులవివక్షత అసమానతలను తొలగించాలని కుల రహిత సమాజం కోసం పునాదులు వేశాడని, అహింస మార్గంలో నడవాలని అష్టంగాలు, పంచశీలలు సమాజానికి అయన పునాది వేసి ఈ సమాజానికి మార్గం చూపించాడని, ప్రపంచ చరిత్రలో మొట్టమొదటిసారిగా స్వేచ్ఛ, సమానత్వం స్త్రీల సమానత్వం గూర్చి బుద్ధుడు బోధించాడని, సమతా మమతను కరుణ జాలిని చూపిస్తూ దళిత, పీడిత వర్గాల స్త్రీల విముక్తి కోసం సన్మార్గాన్ని చూపించిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి బుద్ధుడని ఆయన శిష్యులే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, సామ్రాట వీర అశోక చక్రవర్తి వీరంతా బుద్ధుని మార్గంలో ప్రయాణించే ప్రపంచ మేధావులుగా వెలుగొందారని అన్నారు. ప్రస్తుత సమాజం మొత్తం కూడా హింస, స్త్రీలపై దాడులు, దోపిడీ అనేక రాజ్య హింసకు ప్రేరేపిస్తూ అసమానతలతో కూడిన ఈ రోజుల్లో బుద్ధుడి మార్గమే సమ సమాజ స్థాపనకు ఏకైక మార్గమని ఈ బుద్ధుడి ఆలోచనలతో ఈ సమాజం నడవాలని కిషన్ నాయక్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వాసం ఆనంద్ కుమార్ న్యాయవాది, డాక్టర్ పరికిండ్ల అశోక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఆంగోత్ చందులాల్, తిప్పర్తి శ్రీధర్ ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, బెజ్జం ఎల్లేష్ మలమానాడు రాష్ట్ర కార్యదర్శి, జలంధర్ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు, కొప్పుల రమేష్ సామాజవాది పార్టీ జిల్లా అధ్యక్షులు, బాదావత్ సురేష్ సేవాలాల్ సేనా నాయకులు, హెచ్ నాగరాజు, కరత్ కుమార్ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తొలి అక్షరం/కొందుర్గ్, మే 12:** రంగారెడ్డి జిల్లా, కొందుర్గ్ మండలంలోని అగిర్యాల గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. రైతుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ తో రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి రద్దు చేసి భూభారతితో అర్హులైన రైతులకు భూములపై హక్కులు కల్పిస్తున్నట్లుగా తెలిపారు. రెవెన్యూ సదస్సు లో భూ సమస్య ఉంటే దరఖాస్తులు సమర్పించి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, కొందుర్గ్ మండల అధ్యక్షుడు కృష్ణా రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ ఎంపీటీసీలు అంజి రెడ్డి,మల్లేష్ గౌడ్, నాయకులు సీతారాం ,స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# పరిశోధన తోటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 12:** సోమవారం మహబూబాబాద్ జిల్లా మల్యాల గ్రామంలో శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం పరిశోధనల నిమిత్తం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి, హార్టికల్చర్ విశ్వవద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. భగవాన్, డీన్ డాక్టర్ చీనానాయక్, సంబంధిత శాస్త్రవేత్తలతో పరిశోధనల తోటలను పరిశీలించారు, ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. భగవాన్ మాట్లాడుతూ శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం పరిశోధనలకు అనువైన ప్రదేశం మల్యాల గ్రామం అని, ఇక్కడ అధికంగా మామిడి, జామ, సపోటా, వాక్కాయ , పనస, తదితర ఉద్యాన పంటల పై పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపినారు. అలాగే ఉద్యాన పరిశోధన స్థానం, మల్యాల ద్వారా వరంగల్ చపాటా మిరపకాయకు భౌగోళిక సూచిక (జి ఐ) ట్యాగ్ వచ్చింది. ఇది తెలంగాణలో 18వ ఉత్పత్తిగా జి ఐ గుర్తింపు పొందినది. స్థానికంగా దీనిని 'టొమాటో మిరపకాయ' అని కూడా అంటారు. కలెక్టర్ హార్టికల్చర్ యునివర్సిటీ పరిశోధనలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న,శాస్త్రవేత్తలు డాక్టర్ నాగరాజు, ప్రశాంత్, వేంకట లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాల్సిందే

- ఇంకా ఎన్నాళ్లు అక్రమ కేసులు.
- ఉక్కు పరిశ్రమ ప్రారంభించేంతవరకు కేంద్రంపై పోరాటం ఆగదు.
- కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు....సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి
- ఉక్కు పరిశ్రమ ఉద్యమ కేసులో భాగంగా కోర్టుకు హాజరైన నేతలు

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 12:** మహబూబాబాద్ జిల్లా కోర్టుకు బయ్యారం ఉక్కు పరిశ్రమ స్థాపనకు నాడు జరిగిన ఉద్యమం కేసులో భాగంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు రామరాజు శంతన్, గుంజే హనుమంతు మిరియాల మల్లికార్జున్ లు కోర్టుకు హాజరైనారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 2014 విభజన చట్టంలో ఉన్న బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ప్రారంభించలేదు అన్నారు పదేళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ కేంద్రంలో ఒత్తిడి తేవడంలో విఫలమయ్యారని అన్నారు బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం వలన మానుకోట జిల్లా నిరుద్యోగులకు సుమారు పదివేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు కేంద్ర ప్రభుత్వం బయ్యారం ఉక్కు పరిశ్రమ ప్రారంభించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బిజెపి ఎంపీలు కేంద్ర మంత్రులు ఉండి ఏం చేస్తున్నారన్నారు విభజన హక్కులను రాబట్టడంలో రాష్ట్ర బిజెపి నేతలు విఫలమయ్యారన్నారు నాడీ ఉద్యమంలో భాగంగా కోర్టుల చుట్టూ తిరుగుతున్నామన్నారు అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలన్నారు నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడానికి కృషి చేయాలన్నారు వెంటనే అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.




# ప్రశాంత్‌ని ఆశీర్వదించిన ఈటల రాజేందర్

**- శాలువాతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ఈటల రాజేందర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 12:** ప్రజల్లో సేవా పథంలో తనదైన ముద్ర వేస్తున్న బీజేపీ యువ నాయకుడు, బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ జన్మదినం సందర్భంగా, బీజేపీ షాద్ నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందే బాబయ్య నేతృత్వంలో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు, బీజేపీ ముఖ్య నేత ఈటల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ ప్రశాంత్ ముదిరాజ్ ని శాలువాతో ఘనంగా సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల్లోకి నడిచే నాయకుడు, సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉండే యువతలో రోల్ మోడల్ అంటూ ప్రశంసించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆశీర్వచనాలు అందించారు.

# కేహెచ్ఛ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ అందజేత

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని నేతాజీ యువజన మండలి క్రీడాకారులకు కేహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో క్రికెట్ కిట్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షులు ప్రతికంఠం శాంతన్ రాజ్,ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళీకృష్ణ, యువజన మండలి సభ్యులు యాస మహేందర్ రెడ్డి,గుండెగాని కిరణ్ గౌడ్,గడ్డం సతీష్ గౌడ్, యాస సుభాష్ రెడ్డి,సూర్య, గుండెగాని వినయ్,లక్ష్మణ్, అభినయ్,భరత్,రాజు,సాయి,బండారి సాయి,రామ్ చరణ్, మనీ,శివ,పంజాల శివ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## బీరప్ప కళ్యాణ మహోత్సవానికి హాజరైన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

- భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేశం



**తొలి అక్షరం/రామన్నపేట మే 12:** రామన్నపేట మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవానికి హాజరైన. నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య , భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## శ్రీవేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే12:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్,మాజీ జడ్పీటీసీలు రామకృష్ణారెడ్డి , గడ్డమిది పాండరి,బిఆర్ఎస్ నాయకులు సుధాకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే12:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో కురుమ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం రోజున మండల అధ్యక్షులు మహేందర్ చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. కురుమలంతా ఐక్యతతో ఈ సభ్యత కార్యక్రమం నిర్వహించుకొని గ్రామస్థాయిలో మన కురుమల సమస్యలను ప్రభుత్వంపై పోరాడవలసిన అవసరం ఉంది కాబట్టి గ్రామస్థాయి కమిటీ ఎన్నుకొని మండల జిల్లా రాష్ట్రస్థాయిలో అధ్యక్షున్ని ఎన్నుకొని కురుమల రాజ్యాధికారం కోసం చట్టసభలో పోరాటాన్ని చేయడం కోసం సభ్యత్వ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కర్రె లక్ష్మణ్, అధ్యక్షులు కర్రె మల్లేష్, మాజీ అధ్యక్షులు కర్రె కృష్ణ, గుల్లేని జహంగీర్, కర్రె సత్యనారాయణ, ఎర్ర మల్లయ్య, కర్రే చంద్రశేఖర్, మోటే సురేష్, కర్రే స్వామి, కర్రె మధు, కర్రె మధు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం భవనం కోసం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి వినతి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే12:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపల్ 3వ వార్డు ఎస్సీ కాలనీలో మహిళ సంఘం భవన నిర్మాణం కొరకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని సోమవారం రోజు కలసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఎమ్మెల్యే ఐలయ్య స్పందించి త్వరలో మహిళ సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బూడిద నర్సమ్మ,బూడిద కిష్టమ్మ, ఇటికాల గౌరమ్మ,బూడిద కమలమ్మ, బూడిద అంజమ్మ, గుడ్ల నరేష్ కుమార్, బరిగే రామ్ చందర్, బూడిద మధు, తదితరులు పాల్గొన్నారు.



## పెళ్లిరోజు సందర్భంగా బానోత్ సక్రు దంపతులను ఆశీర్వదించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**తొలి అక్షరం/నెక్కొండ మే 12:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన బానోతు సరోజ -సక్రు నాయక్ ల పెళ్లి రోజు మహోత్సవ వేడుకలో భాగంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గన్మెన్ గా పనిచేస్తున్న సందర్భంగా భానోతు సరోజ -సక్రు ల పెళ్లి రోజు వేడుకలను నెక్కొండ మండల కేంద్రంలో స్వయంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పెళ్లి రోజు వేడుకలలో గుగులోత్ జ్యోతి -శేఖర్ మోడల్ స్కూల్ టీచర్, గుగులోతు శ్రీనివాస్, భూక్య హరిలాల్ చెరువు ముందు తండా మాజీ ఉపసర్పంచ్, బానోతు శ్రీకాంత్,రవి, వినోద, వారి పిల్లలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిగతా మిత్రులు ,బంధుమిత్రులు శ్రేయోభిలాషులు ఉన్నారు.

## కాకతీయ కళా సంపద రామప్ప దేవాలయాన్ని, రామప్ప సరస్సును విధ్వంసం చేసే కుట్ర

- తీవ్రంగా వ్యతిరేకిస్తున్న బీ ఆర్ ఎస్: పెద్ది సుదర్శన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే



**తొలి అక్షరం/నర్సంపేట మే 12:** నర్సంపేట పట్టణంలోని మాజీ శాసనసభ సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పత్రిక ప్రకటనను విడుదల చేయడం జరిగింది.దీనిలో భాగంగాకేంద్ర,రాష్ట్ర,ప్రభుత్వాలు మళ్లీ కుట్ర చేస్తూ..యునెస్కో గుర్తింపు పొందిన కాకతీయ కళా సంపద రామప్ప దేవాలయాన్ని,రామప్ప సరస్సును విధ్వంసం చేసే కుట్ర జరుగుతుంది.అని దీన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తు వ్యతిరేకిస్తుంది.అనికెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రామప్ప పరిసరాల్లో బొగ్గు మైనింగ్ గురించి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదన తెస్తే తీవ్రంగా వ్యతిరేకించి అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన బొగ్గు నిల్వలు అక్కడ లేవని సాధారణ నిలువలు మాత్రమే ఉన్నాయని చరిత్ర కలిగిన రామప్ప ,సరస్సు దేవాలయం విధ్వంసానికి గురై అవకాశం ఉన్నందున దాని ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కేసీఆర్ వ్యతిరేకించి దేవాదుల ఫేజ్ -3 లో భాగంగా 9 టీఎంసీ ల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఏర్పాటు చేసి రామప్ప-పాకాల,రామప్ప - రంగయి చెరువు ద్వారా నీళ్లు ఇవ్వటం జరిగింది.రామప్ప పరిధిలో ఇలాంటి ఓపెన్ కాస్ట్ మైనింగ్ వల్ల ప్రాజెక్ట్ ప్రమాదంలో పడే అవకాశం ఉంది రామప్పఅని చుట్టూ ఐదు కిలోమీటర్ల పరిధిలో ఎలాంటి ఓపెన్ కాస్టు చేయకూడదని నిబంధనలు ఉన్నా కూడా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని రేవంత్ ప్రభుత్వం ఇటీవల జీయాలాజికల్ సర్వే నర్వహించడం తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలియజేసారు.

## తన స్వయం ఉపాధి కోసం బాధం పాలు షేక్

- జ్యూస్ సెంటర్ వ్యాపారాన్ని మొదలు పెట్టిన కానుగంటి శ్రీశైలం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు వద్ద బీసీ బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం తన స్వంత కాళ్ళ మీద నిలబడడం కోసం స్వయం ఉపాధి నిమిత్తం వేసవి కాలంలో ప్రజలకు ఉపశమనం కలిగించే భాదం పాలు షేక్ - జ్యూస్ సెంటర్ వ్యాపారాన్ని మొదలుపెట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తాపం నుండి ప్రజలు బయటపడటం కోసం తన వద్ద లభించే పరిశుభ్రమైన చల్లని బాధం షేక్ - జ్యూస్ లను సరసమైన ధరలలో సేవించాలని అన్నారు. శ్రీశైలం భాదం షేక్ జ్యూస్ సెంటర్ వద్ద ధరలు ఈ విధంగా ఉన్నాయి. బాధం షేక్:20 రూ,,బీలస్సీ :20 రూ,,బీకుల్ఫీ : 40 రూ,,బీ ఫ్రూట్ సలాడ్ : 40 రూ,,బీఖాజూ షేక్ :60 రూ,,బీలభిస్తాయని ఫంక్షన్ లకు ఆర్డర్స్ పై హెూల్ సెల్ ధరలోనే అందజేస్తామని అన్నారు. ప్రజలు ఆదరించాలని కోరారు.

## ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన పారా లీగల్ వాలంటీర్స్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే12:** యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అదేశాలనుసారం సోమవారం నాడు మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో వలిగొండ మండలంలోని మందాపురం ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను పారా లీగల్ వాలంటీర్ బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలంలు ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. అక్కడ తూకం(కాంటా) తీరును పరిశీలించడం జరిగింది. రైతుల పంట కొనుగోలు రశీదులు, ట్రక్ షీట్ బుక్ లను పరిశీలించడం జరిగింది. అక్కడ మార్కెట్ లో కాంటా తీరులో ప్రతి బస్తాకి 500 గ్రాముల(అర కిలో) రైతులు నష్టపోతున్న తీరును గమనించి, రైతులకి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా మార్కెట్ ను నడపడానికి మొత్తం నాలుగు(4) మంది ఉండాలి, కానీ ఇక్కడ ఇద్దరు మాత్రమే ఉన్నట్లు గుర్తించడం జరిగింది.



## ఘనంగా అంతర్జాతీయ మాతృదినోత్సం

- మా మాతృమూర్తిని సన్మానించడం ఆనందంగా ఉంది
- నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**తొలి అక్షరం/నర్సంపేట మే 12:** అంతర్జాతీయ మాతృదినోత్సవాన్ని ప్రపంచంతో పాటు మన దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకునే మాతృదినోత్సవం(మధర్స్ డే) ను ఆదివారం బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తన తల్లి డ్యాగల రమణమ్మ ని నర్సంపేట పట్టణంలోని తన నివాసంలో తల్లి సమానులైన వారిని మా ఇంటికి ఆహ్వానించి వారి సమక్షంలో అమ్మ కు శాలువా కప్పి సన్మానించుకుని మాతృ దినోత్సవాన్ని సంతోషంగా నిర్వహించు కోవడం జరిగిందని శ్రీనివాస్ అన్నారు.అనంతరం మాతృ సమానులైన మాజీ వార్డు మెంబరు దూదిమట్ల కొమురమ్మ, వీరలక్ష్మి,ఎంగళ సరోజన, తాళ్ళపెల్లి రాజమ్మ లను కూడా శాలువా కప్పి సత్కరించుకోవడం జరిగిందని శ్రీనివాస్ అన్నారు.ఈ అంతర్జాతీయ మాతృదినోత్వాన్ని (మధర్స్ డే) ను మా తల్లి తో పంచుకొని దంపతులము ఆశీస్సులు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

## రైల్వే అభివృద్ధి పనులు పరిశీలించిన ఎస్టీ కమిషన్ సభ్యులు



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 12:** కేంద్ర ప్రభుత్వం రైల్వే స్టేషన్ లను అభివృధి చేయాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న మహబూబాబాద్ రైల్వే స్టేషన్ జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ పరిశీలించారు. హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ,కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం సామాన్య ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు కల్పించడం కోసం రైల్వే శాఖను అభివృధి చేస్తుంది.మహబూబాబాద్ రైల్వే స్టేషన్ ను కేంద్ర ప్రభుత్వం 40కోట్ల రూపాయలతో అమృత్ భారత్ స్టేషన్ కింద నిధులు మంజూరీ చేసి అభివృధి చేస్తుంది.మహబూబాబాద్ నుంచి ఖమ్మం,విజయవాడ,తిరుపతి, వరంగల్,జనగామ అనేక ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా రైల్వే శాఖ రవాణా సౌకర్యం కల్పిస్తుంది.నూతనంగా నిర్మిస్తున్నటువంటి నాలుగో ప్లాట్ఫామ్ 40 మీటర్ లు మంజూరీ కాగా ఇంకో 400 మీటర్ పొడిగించాలని రైల్వే శాఖ అధికారులకు విన్నవించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ స్టేషన్ మాస్టర్ మరియు రైల్వే శాఖ సంబంధిత అధికారులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశం



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 12:** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర ఫంక్షన్ హాల్ నందు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మహబూబాబాద్ నియోజకవర్గం పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశానికి మహబూబాబాద్




శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్, అబ్జర్వర్ పొట్లం నాగేశ్వరరావు, రవళి రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా సమావేశంలో ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ.కార్యకర్తలే పార్టీకి బలమైన పునాది అని తెలిపారు. అలాగే పార్టీ బలంగా ఉంటేనే కార్యకర్తలు బలంగా ఉంటారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కార్యకర్తల కష్టంతోనే ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేశారు.నాయకులైనా, కార్యకర్తలైనా పార్టీని ఇబ్బంది పెట్టేవిధంగా వ్యవహరించకూడదని సూచించారు.పార్టీ సంస్థాగత నిర్మాణంలో,కమిటీల ఏర్పాటులో పై స్థాయి నుండి కింది స్థాయికి రావడం సరైంది కాదని, గ్రామ స్థాయి నుండి పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు. అప్పుడే సరైన నాయకత్వానికి అవకాశం లభిస్తుందని అన్నారు. సిఫార్సుల ద్వారా, నామినేటెడ్ గా పదవులు ఇవ్వకుండా క్షేత్రస్థాయిలో కార్యకర్తల సమక్షంలో సమావేశాలు నిర్వహించి అర్హతను బట్టి పదవులు కేటాయించాలని తెలిపారు. కమిటీల ఏర్పాటుకు ఒక నియమావళిని రూపొందించి దానికి అనుగుణంగా కమిటీల ఏర్పాటు ఉండాలని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ కోసం పని చేసేవారికే పదవులు..

**• గ్రామీణ ప్రాంతం నుంచి పార్టీ బలోపేతానికి కృషిచేయాలి.. • కార్యకర్తలే పార్టీకి బలం బలగం: ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్..**

**తొలి అక్షరం/నెల్లికుదురు/ మే 12:** పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి పదవులు వస్తాయని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ స్పష్టం చేశారు. సోమవారం సోమవారం మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఏఐసీసీ, టి పి సి సి, ఆదేశాల మేరకు రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సూచనతో డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పార్టీ సంస్థ గత నిర్మాణ సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, పిసిసి అబ్జర్వర్ రవళి రెడ్డి తో కలిసి మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతం నుంచి పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు.పార్టీ కోసం పని చేసిన వారికి సంస్థాగత పార్టీ పదవుల్లో ప్రాధాన్యత కల్పిస్తామని,కష్టకాలంలో పార్టీ కోసం పని చేసిన వారిని పార్టీ గుర్తిస్తుందని, అవకాశాలు కల్పిస్తుందన్నారు.తానూ కూడా పార్టీ కోసం పని చేశానని, నా పనిని చూసిఅధిష్టానం తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిందన్నారు.అలాగే నెల్లికుదురులో



ఏంతో మంది కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రతిపక్షంలో,కష్టకాలంలో ఉన్నప్పుడుపార్టీ కోసం పని చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అవకాశం వచ్చినా... రాకపోయినా... పదవులు ఉన్నా... లేకున్నా పార్టీ సిద్ధాంతం కోసం పని చేస్తే... పదవులు అవే వస్తాయన్నారు.జిల్లా, బ్లాక్, మండల, గ్రామ స్థాయిలలో పర్యటించి, అందరి అభిప్రాయాలు తీసుకుని, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలను అభిప్రాయం తీసుకుని ఆశావహుల జాబితాను తయారు చేసి, అధిష్టానానికి పంపిస్తామని వెల్లడించారు.**గ్రామస్థాయిలో నూతన కమిటీలను నియమించాలి: అబ్జర్వర్ రవళి రెడ్డి..** ఈ సమావేశంలో అబ్జర్వర్ గా విచ్చేసిన రవళి రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ స్థాయిలో నూతన కమిటీల నిర్మాణం చేపట్టాలని గ్రామస్థాయి పార్టీ బలోపేతానికి ప్రతి




ఒక్కరూ కృషి చేయాలని తద్వారా పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని మహబూబాబాద్ నియోజకవర్గంలో శాసన సభ్యులు డాక్టర్ మురళీ నాయక్ నాయకత్వంలో కార్యకర్తలు బలంగా ఉన్నారని వారంతా ఎమ్మెల్యే తో ఉన్న సంబంధానికి నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదళ్ల యాదవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల, గుట్టయ్య గౌడ్, జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని సత్యపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు హెచ్ ,వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రభుత్వం ప్రతినిధులు, మార్కెట్ చైర్మన్లు,డైరెక్టర్లు,గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులు వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు(ఎం) పట్టణంలో ఈ నెల 15 తారీకు నుండి 15 రోజుల పాటు నిర్వహించే వేసవి శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు(ఎం)మండల విద్యాధికారి కే మహాదేవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిబిరంలో ఇండోర్,అవుట్ డోర్ క్రీడలు,స్పోకెన్ ఇంగ్లీష్,చిత్ర లేఖనం తదితర విబాగాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆరు నుండి తొమ్మిదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయుడిని సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు.

## సుద్దాలలో శ్రీవేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం గుండాల మండలం సుద్దాల గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి వారి కళ్యాణ మహోత్సవానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరివెంటా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, నాయకులు ఉన్నారు.

# వెంకటగిరి శ్రీ లక్ష్మినరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

**• పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దంపతులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా:** తుర్కపల్లి మండలం వేంకట పురం గ్రామంలో స్వయంభువుగా కొలువైన శ్రీ వెంకటగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వారి సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత మరియు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత కళ్యాణ తంతులను వీక్షించారు.స్వామి వారి కళ్యాణం లో భాగంగా కన్యాదానం, జీలకర్రబెల్లం, మంగళ్య ధారణ తంతులను వీక్షించారు.అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం చేయగా ఆలయ నిర్వహుకులు శాలువా కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.

# ప్రభాకర్ మృతి పార్టీకి తీరని లోటు..

**• పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించినా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్.భూక్యా మురళి నాయక్..**



**తొలి అక్షరం/నెల్లికుదురు/మే 12:** చీకటి ప్రభాకర్ మృతి పార్టీకి తీరనిలోటని ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ అన్నారు. నెల్లికుదురు మండలం, ఆలేరు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చీకటి ప్రభాకర్ తాటిచెట్టు పై నుంచి కింద పడి మరణించడం విషయాన్ని తెలుసుకొని సోమవారం ప్రభాకర్ పార్తివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరంమహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకుంటుందని అదేవిధంగా మనో ధైర్యంతో ముందుకెళ్లాలని ఆధైర్య పాడవద్దని ఆ కుటుంభానికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయిని సత్యపాల్ రెడ్డి, మండల పార్టీ నాయకులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ స్థానిక నాయకులు ,మాజీ ప్రజా ప్రతినిధులు,డైరెక్టర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల ఓబీసీ సేల్ అధ్యక్షుడికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహడ్ గ్రామానికి చెందిన మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ఆత్మ మిత్రుడు బత్తిని ఉప్పలయ్య గౌడ్ దంపతులకు హృదయ పూర్వక పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు.అన్నా మీరు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో భద్రాచలం సీతారామ చంద్రుల్లాగ చల్లగా ఉండాలని భగవంతుణ్ణి కోరుకుంటూ మరొక్కసారి హృదయ పూర్వక పెళ్లిరోజు శుభాకాంక్షలు అని తెలిపారు.

# ఆర్మీ సైనికులకు లక్షరూపాయలు అందజేసిన బీర్ల అయిలయ్య కుమారుడు బీర్ల శివమణి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే12:** ఆర్మీ సైనికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుమారుడు బీర్ల శివమణి లక్ష రూపాయలు సహాయం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సమక్షంలో అందజేశారు. చిన్నప్పటి నుండి తన కిడ్డి బ్యాంక్ లో దాచుకున్న లక్ష రూపాయలు తన తల్లి బీర్ల అనితతో కలసి సోమవారం రోజున కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. దీంతో కలెక్టర్ కార్యాలయంలో ఉన్న అధికారులు, అందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిన్న తనంలోనే ఇంతటి సేవ గుణం బీర్ల శివమణి కి ఉండటంతో కలెక్టర్ హనుమంత రావు శాలువా కప్పి అభినందలు తెలిపారు.



# భారత ఆర్మీకి ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యేక పూజలు

**• నిర్వహించిన బిజెపి మండల పార్టీ రామన్నపేట బండ మధుకర్ రెడ్డి**

**తొలి అక్షరం/రామన్నపేట మే 12:** దేశం కోసం ప్రాణాలను లెక్క చేయకుండా పోరాటం చేస్తున్న భారత ఆర్మీ కి ప్రతి అడుగులో విజయం సాధించాలి అని పాకిస్తాన్ మనల్ని ఎదురుకునే దమ్ము లేక దొంగ చాటున దాడులు చేసే అవకాశం ఉంది అలాంటి విపత్కర పరిస్థితి లో కూడా భారత ఆర్మీకి ఎలాంటి నష్టం కలగకుండా కాపాడాలి అని నరేంద్ర మోడీ తీసుకునే ప్రతి నిర్ణయం లో ఆశీస్సులు ఉండాలి అని రామన్నపేట హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకల్ నియోజకవర్గం ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య కంభంపాటి శివరంజని బట్టే రమేష్ శనగొండ మల్లికార్జున్ మద్దెలపూరి ఐలయ్య జంగిలి సత్యనారాయణ బెజ్జంకి శివకుమార్ రేపాక లింగస్వామి అక్కెనపల్లి సైదులు గన్నెబోయిన మధు దావునూరి అజయ్ స్వామి బొడ్డుపల్లి సైదులు నోముల శ్రీను నరేష్ బోయపల్లి ప్రవీణ్ బాత్క నరేష్ పెండెం శీను నల్లబోతు మధు తదితరులు పాల్గొన్నారు




## గంగాభవాని బీరప్ప స్వామి పండుగకు హాజరై ప్రత్యేక పూజలు

**- నిర్వహించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**తొలి అక్షరం/రామన్నపేట మే 12:** 12-05-2025 (సోమ వారం) నాడు రామన్నపేట మండల కేంద్రంలోని నిర్వహించిన బీరప్ప స్వామి పండుగకు హజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి., మండలంలోని పల్లివాడ గ్రామంలో నిర్వహించిన గంగాభవాని మల్లన్న స్వామి పండుగకు హజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన.నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశ్శీసులు ప్రతి ఒక్కరికి పై ఉండా లని ఎమ్మెల్యే దేవతలను వేడుకున్నట్లు తెలిపారు., అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించారు..



# ఘనంగా మాతృ దినోత్సవ కార్యక్రమం

**● జాతీయ బీసీ సేన షాద్నగర్ మహిళా కమిటీ ఆధ్వర్యంలో పలువురు మాతృ మూర్తులకు సత్కారం**





**తొలి అక్షరం/షాద్ నగర్, మే 12:** మాతృ దినోత్సవాన్ని భాగ్యనగర్ కాలనిలో జాతీయ బీసీ సేన షాద్ నగర్ మహిళా కమిటీ నియోజకవర్గ అద్యక్షులు బాస వరలక్ష్మి ఇంటి ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఎంసెట్లో స్టేట్లో 1500 ర్యాంక్ స్టూడెంట్ చందన తల్లి రెబ్బ లావణ్య గారికి (రెబ్బ విజయకుమార్), బచ్చల విజయ గారికి, వడ్ల సుజాత గారికి, రేఖ టైలర్ , సోనా టైలర్ జగదీశ్వరి గారికి, మరియు సమావేశానికి హాజరైన మాతృమూర్తులకు సన్మానించడం జరిగింది.తమ కుటుంబాల కొరకు నిబద్ధతతో నిస్వార్థంగా కాపాడుతున్న పలువురు మాతృమూర్తులకు శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అమ్మల జీవిత ప్రయాణం గురించి మాట్లాడారు. తమ కుటుంబాలను చక్కగా నిర్వహిస్తూ, పిల్లల విజయాలలో దోహదపడిన తల్లుల త్యాగం ఎంత గొప్పదో పలు సంఘటనల ద్వారా తెలియజేశారు."తల్లి ఆశీర్వాదమే నిండు వెలుగు, ఆమె ఉన్నచోటే నిజమైన దేవాలయం" అంటూ పలువురు భావోద్వేగంగా అన్నారు.కార్యక్రమంలో అతిధులు జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్, జిల్లా కార్యదర్శి జువ్వ సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సదర్ శ్రీనివాస్ యాదవ్, షాద్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్, షాద్ నగర్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్ , చెన్న బాలరాజు ఫరూక్నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్, అధ్యక్షులు పాలాది శ్రీనివాస్, నందిగామ మండల్ అధ్యక్షులు నర్సింలు,గంగిశెట్టి జ్యోతి, నియోజకవర్గ అధ్యక్షురాలు బాస వరలక్ష్మి, కార్యదర్శి సుగిరి శారద, ప్రచార కార్యదర్శి చెరుకు మమత, సహాయ కార్యదర్శి ఏలూరు వసంత, ఫరూక్ నగర్ మండల అధ్యక్షురాలు జక్కుల జలజ, ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షురాలు అనూప స్రవంతి ప్రధాన కార్యదర్శి పబ్బతి రాణి బి కావ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న డా.ఓవైస్‌ని సన్మానించిన టిజెయు జిల్లా అధ్యక్షుడు షానూర్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే12:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపల్ కేంద్రంలో సోమవారం రోజున ఇటీవల రాజ్ న్యూస్ వారి విస్నా టీవీ హెల్త్ ఛానల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు సీతక్క మరియు శ్రీధర్ బాబు చేతుల మీదుగా భువనగిరి పట్టణానికి చెందిన పల్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ మొహమ్మద్ ఓవైస్ ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్న సందర్భంలో సోమవారం రోజున తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా హాస్పిటల్ కి వెళ్లి వారిని శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని మరియు పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలకు మంచి వైద్యం అందిస్తున్న సందర్భంలో వారికి ఈ ఉత్తమ డాక్టర్ అవార్డు రావడం చాలా సంతోషకరమని మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ప్రజలకు మంచి వైద్యాన్ని అందించాలని కోరారు.

# ఇరువురు మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచేత

**● కేహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హారిదీప్ రెడ్డి 5000ల చొప్పున ఇరు కుటుంబాలకు సహాయం**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందినటువంటి ఎర్ర యాదిరెడ్డి మరియు కోల ఐలయ్య కుమార్తె రేణుక వారి కుటుంబాలను తాజా మాజీ సర్పంచ్ గణగని మాధవి మల్లేశం గౌడ్, పరామర్శించి వారి కుటుంబానికి కేహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ అధినేత రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో ఇరు కుటుంబాలకు 5000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబాలకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగుల యయాతి రాజు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగుల యాదగిరి యాదవ్,తాజామాజీ ఉపసర్పంచ్ ఎర్ర శోభ వెంకట్రెడ్డి ,గౌడ సంఘం అధ్యక్షులు నక్కల నరసయ్య గౌడ్, మక్తాల స్వామి , నాగుల వెంకట్ నారాయణ, ఎర్ర నర్సిరెడ్డి, కోల మల్లయ్య, నాగుల ఆదినారాయణ, మక్తాల శ్రీశైలం, మక్కాల రమేష్, ఎర్ర మహేందర్ రెడ్డి, ఎర్ర సురేందర్ రెడ్డి, ఇంద్రాల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.





# ఫోర్ లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**● 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి**

**● మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలీ**

**● ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్**

**తొలి అక్షరం/షాద్ నగర్, మే 12:** నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు.ఈ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మే 20న జరిగే సార్వత్రిక సమ్మె గోడ పోస్టర్లను నేడు షాద్నగర్ బస్టాండు కూడలిలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం శ్రీను ఆధ్వర్యంలో జరిగిన పోస్టర్ విడుదల కార్యక్రమానికి పర్వతాలు ముఖ్యఅతిథిగా విచ్చేసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లోకి మార్చి కార్మికులకు హక్కులు లేకుండా చేయడానికి నిరసిస్తూ మే 20న సార్వత్రిక సమ్మెను అఖిల భారత కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆ సమ్మెలో కార్మికులు విస్తృతంగా పాల్గొని కోల్పోయిన చట్టాలను తిరిగి పొందడానికి జరిగే పోరాటంలో కార్మిక వర్గం విజయం సాధించాలని ఆయన పిలుపునిచ్చారుదేశంలో రోజురోజుకు నిత్యవసర వస్తువుల ధరలు ఇతర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు కొనుగోలు చేసే పరిస్థితి లేకుండా పోయిందని ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఆయన విమర్శించారుఅధిక ధరలు ఉద్యోగ భద్రత లేకపోవడం చాలీచాలని జీతాలు కార్మికుల తీవ్రంగా కలచివేస్తుందని ఆయన అన్నారు ఇలాంటి పరిస్థితుల్లో జరిగే సమ్మెను కార్మిక వర్గం విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి లింగం నందిగామ మండల కార్యదర్శి గడ్డం జంగయ్య కేశంపేట మండల కార్యదర్శి ఎం గోవిందు ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి దిష్టిబొమ్మ దహనం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే12:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపల్ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి దిష్టిబొమ్మను వినాయక చౌరస్తా వద్ద దగ్ధం చేసారు.ఈ సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సోయి లేకుండా పూటకో మాట మాట్లాడుతూ సందర్భాన్ని బట్టి ఊసరవెల్లిలా రంగులు మార్చే వ్యక్తివని,ప్రజలు తిరస్కరించి ఓడించి ఇంటికి పంపించారని అన్నారు. భారతీయ జనతా పార్టీ మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఊరుకోరని మీకు తగిన బుద్ధి వచ్చేలా చేస్తారు అని అన్నారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాయ దశరథ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా , అడ్వకేట్ వారాల నర్సిరెడ్డి , మేడి కోటేష్, జనగాం నరసింహచారి, ఎండి మహమూద్, రత్నపురం శ్రీశైలం, పట్టణ ప్రధాన కార్యదర్శి రాల్లబండి కృష్ణచారి, భువనగిరి సదానందం, నరాల రాజు, కానుకుంట్ల రమేష్, నరాల రమేష్, ప్రవీణ్ రెడ్డి, తిరుమలేష్, ముత్యాల సాయికిరణ్, వాస సన్నీ, వాస సాయి,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందచేత

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే12:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో షేక్ రహీంకి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య, మచ్చ వైకుంఠం , యాస అంజిరెడ్డి, మర్ల మల్లేష్, మర్ల మల్లయ్య, మొగిలిపాక పాపయ్య, వెలిసోజు నరేందర్ చారి,చెన్నారం మహేష్, జక్కుల ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.



# జమండ్లపల్లిలో నీళ్ల కష్టాలు



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 12:** మహబూబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 2, 3 వ వార్డు జమండ్లపల్లి లో అనాటి రోజులు కనిపిస్తున్నాయి. గత 4 రోజుల నుండి నీళ్ళు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ కమిషనర్, మున్సిపల్ అధికారులు, వెంటనే స్పందించి జమండ్లపల్లి గ్రామ ప్రజలకు నీటి దహార్తిని తీర్చాలని వేడుకుంటున్నారు. ఇప్పటికే ఎండల త్రీవత్రం వల్ల వడదెబ్బకు గురి అవుతున్నారు నీటి సౌకర్యం లేక డి ఆర్డినేషన్కు లోనవుతున్నారు. జిల్లా యంత్రాంగం పట్టించుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ప్రజా సేవే లక్ష్యం, తుదిశ్వాస వరకు నాపోరాటం

**- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు చామల భానుచందర్ రెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే12:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం సోమవారం రోజు ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ఎండి, చామల ఫౌండేషన్ వ్యవస్థాపకులు చామల భానుచందర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వారు నిన్న నా యొక్క జన్మదినం సందర్భంగా నాపై మీరు చూపిన ప్రేమ అభిమానం ఆప్యాయత అనురాగం అలాగే ఉండాలని, నన్ను కన్న తల్లిదండ్రులకు మరియు నా స్నేహితులకు నా ఆత్మీయ మిత్రులకు మరియు ఫౌండేషన్ సభ్యులకు యువకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మన ఫౌండేషన్ ద్వారా అనేకమంది యువకులకు విద్యార్థులకు నిరుపేద కుటుంబాలకు తన వంతు సహాయంగా అందిస్తూ వారికి ఆపదలో ఆపద్బాంధవుడుగా పనిచేస్తానని విద్యార్థులను యువకులను మంచి మార్గంలో తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# సీఐ కొండలరావుకి అభినందనలు తెలిపిన పట్టణ కాంగ్రెసు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ కు నూతనంగా విచ్చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండల్ రావుకి అభినందనలు తెలిపిన పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు పోలీస్ స్టేషన్ సర్కిల్ గా అప్గ్రేడ్అయి నూతనంగా విచ్చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండలరావుకి పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం తెలపడం జరిగింది. ఆలేరులో శాంతి భద్రతలు మరింత మెరుగుపడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓ బి సి పట్టణ అధ్యక్షులు పొరల్ల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నె సంతోష్, ఆలేటి అనిల్, పాల్గొన్నారు.



## శ్రీలక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే12:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వార్షిక బ్రమ్మోత్సవాలకు హాజరైన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్.వీరివెంటా బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఉన్నారు.

## నాన్న వచ్చేయి లఘు చిత్రం పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా విద్యాధికారి

**తొలి అక్షరం/రాయికల్ మే 12:** రాయికల్ మండలంలోని ఆలూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నటించిన "నాన్న వచ్చేయి" లఘు చిత్రం పోస్టర్ ను జిల్లా విద్యాధికారి కె.రాము ఆయన కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించి,చిత్రాన్ని విడుదల చేశారు.అక్కినపెల్లి సతీష్ దర్శకత్వంలో కృష్ణ చైతన్య ట్యూన్స్,యుట్యూబ్ చానెల్ వారు నిర్మించిన ఈ చిత్రం ఆటల కోసం చదువును,చదువు కోసం ఆటలను నిర్లక్ష్యం చేయకూడదని,పిల్లలకు ఆటలు చదువు రెండు ముఖ్యం అనేది ఈ షార్ట్ ఫిలిం ఉద్దేశ్యమని దర్శకులు సతీష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయు జిల్లా,అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ రావు,అమర్నాథ్ రెడ్డి లు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు సన్మానం

**తొలి అక్షరం/కోరుట్ల మే12:** ఇటీవల మెట్ పల్లి అసిస్టెంట్ సెషన్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసి క్యూటర్ గా నియామకం అయిన చెర్లపల్లి ఆనంద్ గౌడ్ ను బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో సోమవారం సన్మానించారు.ఈ సంద ర్భంగా ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీని వాస్ మాట్లాడుతూ ఆనంద్ గౌడ్ భవిష్య త్తు లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరో హించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్య క్షులు తోగిటి రాజశేఖర్ న్యా యవాదులు జిల్లా వెంకటేశ్వర్లు, బద్దం ల క్ష్మా రెడ్డి,బోడ లక్ష్మణ్, ఏలేటి రామ్ రెడ్డి, ఒజ్జెల శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ఓగు లపు శేఖర్,బక్కూరి రమేష్, రాంపల్లి జగన్,ద్యావని స త్యనారాయణ, రమ ణ, అనిరుధ్, వెంకటేష్ ఉన్నారు.

## ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై ఆకస్మిక దాడులు

**తొలి అక్షరం/కోరుట్ల మే 12:** మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో మెట్ పల్లి పట్టణంలోని ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ల పై దాడులు నిర్వహించి తనిఖీలు చేసి పరిశుభ్రత మరియు వారు వి నియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లా స్టిక్ ను స్వాధీన పరుచుకొని సు మారుగా 1500 రూపాయలు జరి మానాలు విధించడంతో పాటు బ ట్ట సంచుల వాడాలని తెలపడం జ రిగింది.దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ మాట్లాడు తూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూ ర్తిస్థాయిలో నిషేధించి జూటు బ్యా గులు వాడాలని తెలిపినారు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు పరిశుభ్రత పాటించా లని ఏరోజుకారోజు మటన్ చికెన్ గాని ఫ్రెష్ గా వండి ఇవ్వాలని ఫ్రిడ్జ్ లో పెట్టి మరుసటి రోజు వండి ఇ వ్వరాదని అలాంటిది మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని తెలి పారు.దుకాణదారులందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది అని ఆయన తెలప డం జరిగింది. ఈ కార్యక్రమం లో ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నా కర్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్,పున్నం నాయక్, ప్రశాంత్, మహిపాల్ పాల్గొన్నారు.



# రొడ్డ అంజయ్య స్ఫూర్తితో భూ ఉద్యమాలను కొనసాగిద్దాం

**• సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ పిలుపు**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే12:** అమరజీవి కామ్రేడ్ రొడ్డ అంజయ్య 3వ వర్ధంతి స్ఫూర్తితో పేదలకు ప్రభుత్వ భూములు దక్కేవరకు భూ ఉద్యమాలను కొనసాగిద్దామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్ పిలుపునిచ్చారు. సోమవారం రోజున చౌటుప్పల పట్టణంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో కామ్రేడ్ రొడ్డ అంజయ్య 3వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించినారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో " భూమి ఉపాధిహామీ – పాలకుల వైఖరి " పై సదస్సు జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీల నాయకత్వంలో, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనేక భూపోరాటాలు కొనసాగాయని ఆ పోరాటాలలో కామ్రేడు రొడ్డ అంజయ్య కూడా కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆనాడు భూస్వాముల నుండి భూములు గుంజి పేదలకు భూ పంపిణీ ఎర్రజెండా నాయకత్వంలో చేశామని గుర్తు చేశారు. నేటి పాలకులు మళ్లీ భూములను పరిశ్రమల పేరుతో, వెంచర్ల పేరుతో, వ్యవసాయ క్షేత్రాల పేరుతో, తోటల పేరుతో వందలాది ఎకరాల భూములను పోగు చేసుకుంటున్నారని విమర్శించారు. పంటలు పండించి ప్రజల జీవనోపాధికి ఉపయోగపడవలసిన భూములను వందల ఎకరాలు పడవ పెడుతున్నారని అన్నారు. ఎప్పటికైనా ఆ భూములను సాగులోకి తేపోతే ఎర్రజెండాలు పాతి పేదలకు పంచుతామని హెచ్చరించారు. ఆనాడు మార్ప్ఫ పేదలందరికీ



భూములు పంపిణీ జరగాలని చెప్పాడని వారి స్ఫూర్తితో జిల్లాలో కొనసాగుతున్న భూ పంపిణీషేధము ఎత్తివేసే విధంగా, ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్నా పేదలకు నూతన పాస్ బుక్కులు వచ్చే విధంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగించాలని జహంగీర్ పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ కామ్రేడ్ రొడ్డ అంజన్న చిన్ననాటి నుండి ఎర్రజెండా రాజకీయాలకు ఆకర్షితులై కూలీ, భూమి, ఉపాధి కోసం అనేక ఉద్యమాలు చేపట్టారని అన్నారు. అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని ఎత్తివేయాలనె కుట్ర కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. కొత్త కొత్త జీవోలు తెచ్చి 100 రోజుల పనిని 50 రోజులకు తగ్గించాలని చూస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ 600 ఇచ్చి, పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించి, ప్రమాద బీమా సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాల్లో కూడా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ప్రారంభించి పేదలను ఆదుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకుంటున్న ప్రతి వ్యక్తికి జాబ్ కార్డు ఇవ్వాలని నర్సింహ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ



కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు కృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. పాషా, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగిరి కిష్టయ్య, ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి గోశిక కరుణాకర్ పాల్గొని మాట్లాడగా ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి సిరిపంగి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ బాలయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ గుంటోజి శ్రీనివాస్ చారి, పల్లెర్ల అంజయ్య, కుకుట్ల చొక్కా కుమారి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, నాయకులు చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, చింతల సుదర్శన్, బోయ యాదయ్య, కొండే శ్రీశైలం, కందాల రవిందర్ రెడ్డి, అంతటి అశోక్, పొట్ట శ్రీను, జక్కిడి రమణారెడ్డి, తిగుల్ల శ్రీనివాస్, మీసాల శ్రీను, ఆదిముల నందీశ్వర్, మానే సాలయ్య, ఎర్ర శ్రీకాంత్, కాసం వెంకటేష్, రొడ్డ బగత్, రొడ్డ రాములమ్మ, కొంతం శ్రీనివాస్ రెడ్డి, యాట బాలరాజు, యాట ముత్యాలు, ఈ.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహం మనందరి బాధ్యత

**• విద్యార్థులను సత్కరించడం అనేది ఒక సాంఘిక బాధ్యత**

**• పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,తొర్రూర్ ప్రతినిధి(సాంబ),మే12:** పట్టుదలతో చదువుకుంటూ ఉన్నత ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను సత్కరించడం అనేది ఒక సాంఘిక బాధ్యత అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.గ్రామీణ విద్యార్థుల ప్రతిభకు గౌరవం ఎస్ఎస్సి ఫలితాల్లో మెరిసిన విద్యార్థులకు ఘనంగా సన్మానం, డాక్టర్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా అభినందన కార్యక్రమం, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ప్రోత్సాహం ఇవ్వడంలో ముందుండే డాక్టర్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్, ఈసారి పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 140 మంది విద్యార్థులను గుర్తించి ఘనంగా సత్కరించింది. 2024%-%25 విద్యా సంవత్సరంలో జరిగిన ఎస్ఎస్సి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ వేడుకకు ట్రస్ట్ చైర్మన్ ఝాన్సి రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి హాజరయ్యారు.వారు ప్రత్యేకంగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ మాట్లాడారు.ఇలాంటి కార్యక్రమాల వల్ల చదువులోనే కాక,జీవితంలో విజయం సాధించాలనే స్ఫూర్తి విద్యార్థులకు కలుగుతుంది. ఝాన్సి రాజేందర్ రెడ్డి ట్రస్ట్ చేస్తున్న





సేవా కార్యక్రమాలు అభినందనీయం.రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఆదర్శ కార్యక్రమాలు విస్తరించాలి, అని వారు పేర్కొన్నారు.అనంతరం ట్రస్ట్ చైర్మన్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..విద్య అనేది మానవ జీవితంలో మార్పును తీసుకురాగల సాధనం.గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు లేకపోయినా వారు చూపించే పట్టుదల ఎంతో ఆశాజనకంగా ఉంటుంది.అటువంటి



విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారి భవిష్యత్తుకు మార్గదర్శనం చేయడమే మా లక్ష్యం. ఈ ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో మెరుగైన విద్యా అవకాశాలు ఆరోగ్య సేవలు అందించేందుకు మేము కృషి చేస్తాము.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, ట్రోఫీలు,నగదు బహుమతులు అందించబడి నాయి. ఈవెంట్లో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.కొందరు తల్లిదండ్రులు కన్నీళ్లతో తమ పిల్లల విజయాన్ని చూసి ముచ్చటపడ్డారు.ఉపాధ్యాయులు, గ్రామస్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ విద్యార్థులు కూడా కార్యక్రమానికి హాజరై, వారి అభినందనలు తెలిపారు.పరిసర గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థులకు ఈ కార్యక్రమం ఒక పెద్ద వేదికగా నిలిచింది. ముఖ్యంగా ప్రథమ స్థానం సాధించిన విద్యార్థుల పేర్లను స్టేజిపై ప్రకటించి, అందరినీ అలరించారు. విద్యార్థుల విజయ గాథలు విన్న ప్రేక్షకులు చప్పట్లతో వారిని గౌరవించారు.ఈ కార్యక్రమం చివరలో ట్రస్ట్ వాలంటీర్లు సమాజంలో విద్యాభివృద్ధికి తమ భాగస్వామ్యాన్ని తెలియజేస్తూ, మరిన్ని సేవా కార్యక్రమాల పట్ల తమ కట్టుబాటును తెలియజేశారు.

# సేవారత్న డాక్టర్ నందూరి కార్తీక్ జన్మదిన వేడుకలు

**• ఉచిత నేత్ర వైద్య శిబిరం ద్వారా సేవలు • అనాథ పిల్లలకు వృద్ధులకు అన్నదానం కార్యక్రమాలు నిర్వహణ • అభిమానుల నుండి శుభాకాంక్షల వెల్లువ**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే12:** బాపట్ల జిల్లా వేమూరు మండలం, కోడిపర్రు గ్రామానికి చెందిన కార్తీక్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నందూరి కార్తీక్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మొదట కొల్లిపర్ర మండలం చివలూరు గ్రామంలో ఉచిత నేత్ర వైద్య పరీక్షల శిబిరం ప్రారంభించి 100 మందికి పైగా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణి చేసి, కళ్ళజోళ్ళు అవసరం అయినవరికి కళ్ళజోళ్ళు అందజేశారు. అనంతరం తెనాలి కటేవరం కాలువ కట్ట వెంబడి నివసించే అనాథ పిల్లలకు మరియు చెంచుపేట లోని అమ్మ వృద్ధుల ఆశ్రమంలో వృద్దుల మధ్య కేట్ కట్ చేసి వారికి తినిపించి, వారి మధ్య ఆనందంగా గడిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్తీక్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ నందూరి కార్తీక్ మాట్లాడుతూ...తన పుట్టినరోజు సందర్భంగా మంచి సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,



నిరాశ్రాయులు ఎవరు ఆకలితో ఉండకూడదని అలాంటి నిరాశ్రాయులకు, అనాథలకు సేవా చేయడానికి కార్తీక్ ఫౌండేషన్ సేవా సంస్థ పనిచేస్తుందని, సంస్థ ద్వారా నిర్వహించే వైద్య సేవలు కూడా ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాలు నిర్వహించిన తన అభిమానులను అభినందించారు.ఈ కార్యక్రమం లో వైద్య బృందం అన్ని యార్లగడ్డ, సుభాని, యంద్రపాటి అశోక్ కుమార్, కార్తీక్ ఫౌండేషన్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నాగార్జునతో ఛాన్స్ మిస్ చేసుకున్న కాజల్


టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న నటీమణులలో కాజల్ అగర్వాల్ ఒకరు. ఇప్పటి వరకు ఎన్నో సినిమాలతో, అద్భుతమైన విజయాలు అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. కేవలం తెలుగు సినిమాల్లో మాత్రమే కాకుండా ఇతర భాషలోను దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. తన నటన అందంతో ఇండియా వ్యాప్తంగా మంచి క్రేజ్, ఫ్యాన్ ఫాలోయింగ్ దక్కించుకుంది. ఇక పోతే కాజల్ కేవలం హీరోయిన్ పాత్రలు మాత్రమే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది. అయితే తాజాగా ఈ అమ్మడు, నాగార్జునకు సంబంధించిన ఆసక్ఇకర వార్త ఒకటి వైరల్ అవుతుంది..టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోలలో ఒకరైనా నాగార్జున ఇంకా కాజల్ కాంబోలో ఇప్పటివరకు ఒక్క సినిమా కూడా రాలేదు. కానీ వీరిద్దరి కాంబోలో రెండు సినిమాలు మిస్ అయినట్లు- తెలుస్తోంది. నాగార్జున నటించిన 'రగడ' అనే మూవీ చూసే ఉంటారు. ఇందులో అనుష్క, ప్రియమణి హీరోయిన్లుగా నటించారు. అయితే మొదట ఈ మూవీలోని ప్రియమణి పాత్రకు కాజల్‌ను అనుకున్నారట. కానీ కొన్ని కారణాల వల్ల ఆమెను కాకుండా ప్రియమణిని తీసుకున్నారట. ఇక నాగార్జున హీరోగా రూపొందిన 'ది ఘోస్ట్' మూవీ లో కూడా మొదట కాజల్‌ను హీరోయిన్ గా అనుకున్నారట. కానీ అది కుదరకపోవడంతో ఆ సినిమాలో సోనాల్ చౌహాన్ ను హీరోయిన్‌గా తీసుకున్నారు. ఇలా రెండు సార్లు నాగార్జున తో నటించే అవకాశాన్ని కాజల్ మిస్ అయినట్లు- తెలుస్తోంది.





# ఎన్టీఆర్ -నీల్ సినిమాలో శ్రద్ధా కపూర్

పాన్ ఇండియా స్టార్ జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో చేస్తున్న మూవీ షూటింగ్ వేగంగా జరుగుతోంది. మొన్నటి దాకా కర్ణాటకలో ఓ షెడ్యూల్ కంప్లీట్ చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ ఫారిన్ టూర్ లో బిజీగా ఉన్నాడు. కాగా ఈ మూవీలో హీరోయిన్ గురించి ఎప్పుడూ ఏదో ఒక న్యూస్ వినిపిస్తూనే ఉంది. ఇప్పటికే రుక్మిణీ వసంత్ నటిస్తుందనే టాక్ ఎక్కువగా వచ్చింది. ఆమె పేరుపై ఇంకా కన్ఫర్మేషన్ రాలేదు. ఈ క్రమంలోనే మరో స్టార్ హీరోయిన్ ను ఇందులోని సెకండ్ హాఫ్ కోసం తీసుకుంటున్నారంట. సెకండ్ హాఫ్ లో కీలక పాత్ర కోసం ఆమెను తీసుకుంటున్నట్టు- తెలుస్తోంది. ఆమె ఎవరో కాదు బాలీవుడ్ బడా హీరోయిన్ శ్రద్ధా కపూర్. ఆమెకు ఇప్పటికే ప్రశాంత్ నీల్ స్టోరీ గురించి చెప్పగా దాదాపు ఓకే చెప్పేసిందంట. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రాబోతున్నట్టు తెలుస్తోంది. శ్రద్ధా కపూర్ కు అటు- బాలీవుడ్ తో పాటు- ఇటు- సౌత్ లో మంచి ఫాలోయింగ్ ఉంది. ఆమెను ఇందులో తీసుకుంటే బిజినెస్ పరంగా కూడా కలిసొచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. శ్రద్ధా కపూర్ మొన్ననే స్త్రీ-÷-ర2 సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ పాన్ ఇండియా సినిమాలో ఆమె నటిస్తే మూవీకి మంచి క్రేజ్ పెరుగుతుందని.. హిందీ మార్కెట్ లో ఇది బాగా కలిసి వచ్చే అవకాశాలు ఉన్నట్టు- చెబుతున్నారు.




# బెంజ్ సినిమాలో ప్రియామోహన్

లోకేశ్ సినిమాటిక్ యూనివర్శ్ నుండి ఇప్పటి వరకు త్రీ మూవీస్ వచ్చాయి. ఖైదీ, విక్రమ్, లియో ఈ మూడింటికీ లోకేశ్ కనగరాజే దర్శకుడు. కథలన్నీ ఆయనవే. కానీ ఫోర్త్ ఇన్‌స్టాల్ మెంట్ మూవీ బెంజ్‌లో కొత్త దర్శకుడికి ఛాన్స్ ఇచ్చాడు లోకీ. రోమియో అండ్ సుల్తాన్ ఫేం బక్కియరాజ్ కన్నన్‌కు బెంజ్‌ను డీల్ చేసే బాధ్యతలు అప్పగించాడు. రాఘవ లారెన్స్ హీరోగా వస్తోన్న ఈ ప్రాజెక్టుకు లోకీ స్టోరీ ఇవ్వడంతో పాటు-.. ప్రజెంటర్‌గా వ్యవహరిస్తున్నాడు. బెంజ్ ఎనౌన్స్ చేసి సిక్స్ మంత్స్ దాటింది. కానీ కూలీ ప్రాజెక్టులో బిజీగా ఉన్న నేపథ్యంలో లోకేష్ కనకరాజ్ బెంజ్ కథకు మెరుగులు దిద్దలేదని తెలుస్తోంది. ఇక ఇప్పుడు అన్నీసెట్ అవడంతో బెంజ్ ను స్టార్ట్ చేసాడు. తాజా అప్డేట్ ప్రకారం నేడు ఈ సినిమాను అధికారకంగా స్టార్ట్ చేసారు. చెన్నై లో షూటింగ్ మొదలు పెట్టారు. బెంజ్‌లో లారెన్స్‌తో పాటు- సీనియర్ హీరో మాధవన్, అలాగే మలయాళ స్టార్ హీరో నివిన్ పౌలీ మెయిన్ లీడ్స్‌గా కనిపించబోతున్నారు. కోలీవుడ్ భామ ప్రియా మోహన్ హీరోయిన్‌గా నటించబోతుంది. బెంజ్ అవుట్ పుట్ మరింత వయెలెంట్‌గా కథ నేపథ్యంలో రానుంది. తమిళ్ నయా మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ బాణీలు సమకూరుస్తున్నారు. దీని తర్వాత ఖైదీ2ని పట్టాలెక్కించనున్నాడు లోకీ. మరీ బెంజ్ కోసం రోలక్స్ తరహా రోల్ రీ క్రియేట్ చేశాడో, కొత్త క్యారెక్టర్ డిజైన్ చేశాడో చూడాలి.

# నందమూరి కుటుంబంలో మరో తారకరామారావు

నందమూరి హరికృష్ణ మనవడు, జానకీరామ్ కుమారుడు నందమూరి తారక రామారావు హీరోగా పరిచయమవుతున్న విషయం తెలిసిందే. నందమూరి వంశం నాలుగో తరం వారసుడిగా తారక్ ఎంట్రీ- ఇవ్వబోతున్నాడు. ప్రముఖ దర్శకుడు వైవీఎస్ చౌదరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం సోమవారం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు నారా భువనేశ్వరి, దగ్గుబాటి పురందేశ్వరి, గారపాటి లోకేశ్వరి తదితరులు హాజరయ్యారు. నారా భువనేశ్వరి హీరో హీరోయిన్లపై క్లాప్ కొట్టి వారిని అభినందించారు. అయితే ఈ మూవీ ప్రారంభమైన సందర్భంగా.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా వేదికగా తారక రామారావుకు శుభాకాంక్షలు తెలిపారు. తారక రామారావు ఇండస్ట్రీలో అడుగుపెడుతున్న సందర్భంగా ఆయనకు నా హృదయ పూర్వక శుభాకాంక్షలు. ఎన్టీఆర్ గొప్ప విజయాలు అందు కోవాలని కోరుకుంటున్నానని సీఎం చంద్రబాబు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మూవీ ప్రారంభోత్సవం అనంతరం హీరో తారక రామారావు మాట్లాడుతూ, మా ముత్తాత ఎన్టీఆర్, మా తాత హరికృష్ణ, మా నాన్న జానకీరామ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ నాతోనే ఉంటాయని నమ్ముతున్నాను. ఈ రోజు నా కుటుంబ సభ్యులందరూ నన్ను ప్రోత్సహించడానికి ఇక్కడికి రావడం ఎంతో సంతోషాన్నిచ్చింది. ప్రేక్షకుల ప్రేమాభిమానాలే నన్ను ముందుకు నడిపిస్తాయని నమ్ముతున్నాను. ఈ ప్రాజెక్ట్ ప్రకటించినప్పటి నుంచి మీడియా ఎంతో సహకరించింది. వారందరికీ కృతజ్ఞతలని అన్నారు.





# పాన్ ఇండియా పేరుతో వంచన

**• అనురాగ్ కశ్యప్ సంచలన వ్యాఖ్యలు**

తన వ్యాఖ్యలతో కొత్త వివాదానికి అనురాగ్ కశ్యప్ తెరలేపాడు. ఇటీవల వస్తున్న పాన్ ఇండియా చిత్రాలు అనేవి ఒక పెద్ద స్కాం అని విమర్శించాడు. పాన్-ఇండియా సినిమాలకు కేటాయిస్తున్న భారీ బడ్జెట్‌లు, వాటి నిర్మాణానికి తీసుకుంటున్న ఎక్కువ సమయం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మంచి కథలు చెప్పడం కంటే కేవలం పెద్ద సెట్‌ల కోసమే ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారని ఆయన విమర్శించారు. 'ఉరి: ది సర్జికల్ ÷-టస్రైక్', 'బాహుబలి', 'కేజీఎఫ్' వంటి విజయవంతమైన చిత్రాల పద్ధతినే ఇప్పుడు చాలా పాన్ ఇండియన్ సినిమాలు అనుసరిస్తున్నాయని కశ్యప్ అన్నారు. ఈ ట్రెండ్ కొత్త ఆలోచనలకు అడ్డుపడుతోందని, కథను చెప్పే విధానం యొక్క నాణ్యతను తగ్గిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. పెద్ద స్థాయిలో వినోదం అందించడం కంటే బలమైన కథాంశాలపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యమని ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. చాలా సినిమాలు మంచి కథల వల్లే విజయం సాధించాయని, కేవలం 'పాన్-ఇండియా' అనే పేరు వల్ల కాదని ఆయన గుర్తు చేశారు. అయితే కొన్ని పాన్-ఇండియా చిత్రాల విజయాన్ని ఆయన అంగీకరించారు. ముఖ్యంగా ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వం వహించిన 'ఆర్ఆర్ఆర్' సినిమాను ఆయన మెచ్చుకున్నారు. అలాగే, 'స్త్రీ'వంటి సినిమాలు విడుదలయ్యే ముందు పాన్-ఇండియా చిత్రాలుగా గుర్తింపు పొందకపోయినా గొప్ప విజయాన్ని సాధించాయని ఆయన పేర్కొన్నారు. పెద్ద బడ్జెట్‌తో నిర్మిస్తున్న పాన్-ఇండియా సినిమాలలో కేవలం 1శాతం మాత్రమే బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంటున్నాయని కశ్యప్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కువ కలెక్షన్ల కోసం ఎక్కువ సినిమాలు తీయడం వల్ల సినిమా నిర్మాణ నాణ్యత దెబ్బతింటోందని ఆయన అభిప్రాయపడ్డారు.

# మదర్స్ డే రోజు ఆమెకు ప్రత్యేకం

**• కవలలకు జన్మనిచ్చిన హాలీవుడ్ నటి అంబర్ హర్డ్**

హాలీవుడ్ యాక్టర్ అంబర్ హర్డ్ 2025 మదర్స్ డే సందర్భంగా కవల పిల్లలకు జన్మనిచ్చింది. కుమార్తె అగ్నెస్, కుమారుడు ఓషన్‌లకు జన్మనిచ్చినట్లు- పిల్లల పాదాల ఫోటోను షేర్ చేస్తూ..తన ఇన్‌స్టాగ్రామ్ లో ఈ శుభవార్తను తెలిపింది. 2025 మదర్స్ డే నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఎన్నో ఏళ్లుగా నేను నా కుటుంబం కంటున్న కలలు ఈ ఏడాది పూర్తయినందుకు, మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉంది. ఈ రోజు నేను అధికారికంగా మా 'హర్డ్ గ్యాంగ్'లోకి కవలలను ఆహ్వానిస్తున్నాను. నా కుమార్తె అగ్నెస్ నా కుమారుడు ఓషన్ నా చేతులను నిండుగా ఉంచారు. నాలుగేళ్ల క్రితం నా మొదటి పాప ఊనాగ్‌కు జన్మనిచ్చినప్పుడు, నా ప్రపంచం పూర్తిగా మారిపోయింది. ఎక్కువ ఆనందంతో పొంగిపోవడం సాధ్యం కాలేదు. కానీ ఇప్పుడు నేను మూడు రెట్లు- ఎక్కువ ఆనందంతో ఉన్నాను. నా సొంతంగా నా ఇష్టానుసారం, నా సంతానోత్పత్తి సవాళ్లను అధిగమించి, తల్లి కావడం నా జీవితంలో అత్యంత అద్భుతమైన అనుభవం. ఈ విషయంలో నేను ఈ బాధ్యతను ఆలోచనాత్మకంగా ఎంచు కోగలిగినందుకు ఎప్పటికీ ఆనందంగా ఉంది. ప్రపంచంలోని తల్లులందరికీ, నా కలల కుటు-ంబంతో కలిసి నేను మీకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను. ప్రేమతో మీ అంబర్' అంటూ రాసుకోచ్చింది.



